# మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా

## లక్ష్మీదేపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 19.**

లక్ష్మిదేవిపల్లి మండలంలోని ఎదురుగడ్డ నందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎదురుగడ్డ సురేష్, గట్టు మల్ల సర్పంచ్ బట్టు కనకరాజు, ప్రశాంతినగర్ వార్డు సభ్యులు శ్రీకాంత్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ వినోద్, మాజీ సర్పంచ్ తాడూరి రజాక్, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, ప్రవీణ్, పార్టీ ప్రచార కార్యదర్శి లావుడియావెంకటేష్, తరాల దాము, చిన్న నాయక్ పోకల నగేష్, బోసు శివ, కారుకొండరాజు, చిన్ని సందీప్ ,ప్రదీప్, బట్టు రవి, హుస్సేన్, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, రాంజీ, మహేష్ పింకీ, శేఖర్, జగదీష్ లాల్ తండా శ్రీను,తదితరులు పాల్గొనడం జరిగింది



# పసునూరి సత్యనారాయణ కు నివాళులు అర్పించిన మణిరాజ్

**తొర్రూరు ఏప్రిల్19(నేషనలిస్ట్ వాయిస్ )**

పాలకుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ తండ్రి సత్యనారాయణ ఆరోగ్య సమస్యల వల్ల ఆదివారం మృతి చెందటం పట్ల తొర్రూరు బి ఆర్ ఎస్ నాయకులు చకిలేల మనిరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం పసునూరి నవీన్ ను,వారి కుటుంబ సభ్యుల కు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు .మణిరాజ్ తో పాటు 3 వ వార్డ్ కౌన్సిలర్ తూర్పటి రవి,15 వ వార్డ్ అధ్యక్షులుతేరాలసోమన్న.చకిలేల శోభన్, బోల్లు రాజు తదితరులు పాల్గొన్నారు.



# దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్ కు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యమాల ముద్దుబిడ్డ నిస్వార్ధపరుడు కల్మషం లేని వ్యక్తి దేవని రమేష్ మాదిగ దళిత రత్న గ్రహీతను ఘనంగా సన్మానించు గ్రామ అధ్యక్షులు నీరడి సహదేవ్ మాదిగ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుంచి ఉద్యమంలో ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడుపుకుంటూ వస్తున్న దేవని రమేష్ మాదిగ ఉద్యమాభి వందనాలు. విద్యార్థి దశ నుండి అనేక కార్యక్రమంలో పాల్గొని ఎన్నో అవమానాలు ఎన్నో అణిచివేతలు అనుభవించుకుంటూ ఆర్థిక స్వేచ్ఛ లేక ఎన్నో ఇబ్బందులు పడుకుంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు దళిత రత్న అవార్డుతో తెలంగాణ ప్రభుత్వం సత్కరించడం ఇలాంటి అవార్డు మన జాతి బిడ్డకు రావడం చాలా సంతోషంగా ఉంది అని వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామ గౌరవ సలహాదారులు బండారు ఉమేష్ చంద్ర మాదిగ మాట్లాడుతూ దళిత జాతి ముద్దుబిడ్డ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగకీ దళిత రత్న అవార్డు ఇచ్చినందుకు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు డి ఎన్ సహదేవ్ మాదిగ గారి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఒక పాటతో కూడా ఆయన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ సుదీర్ఘంగా దళిత ఉద్యమాలలో పని చేస్తున్న తనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేత అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందని ఈ అవార్డు తనలో బాధ్యతను పెంచిందని ఇక మును ముందు ఇలాగే కొనసాగిస్తానని నాతో పాటు ఉద్యమాల్లో పాలుపంచుకున్న వారికి, అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా నాపై అభిమానంతో ఉద్యమ స్ఫూర్తితో సన్మానించిన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు డిఎన్ శ్యాం ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారులు బండారి కురుమూర్తి మాదిగ, బండారి ఉమేష్ చంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బోరెల్లి స్వాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధికార ప్రతినిధి నాగపూర్ రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బోరెల్లి నరసింహ మాదిగ, బండారు మహేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



# బయట తిరిగేవారు ఎండ తీవ్రతతో, వడదెబ్బ తో ముప్పు

## - వడదెబ్బ తగిలిన వారు చల్లని పానీయాలు తాగకూడదు - చారకొండ మోహన్ కుమార్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామ యువకుడు చారకొండ మోహన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతలు ఇప్పటికే 40 నుండి 46 డిగ్రీలకు చేరుకున్నాయి. ఎండల భయంతో ప్రజలు బయట అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. దీని కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితమయ్యారు. అయితే, ఇంట్లో ఉన్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండతో పాటు, వేడిగాలులు కూడా పెరిగాయి. దీని కారణంగా, గది ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇంటి లోపల ఉన్నవారు కూడా వడదెబ్బకు గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిపై వేడి గాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుంది కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా చారకొండ మోహన్ కుమార్ అన్నారు. అందుకే ఇంట్లో ఉన్నప్పుడు కూడా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఎండ కారణంగా గది ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. సాధారణంగా, గది ఉష్ణోగ్రతలు 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండాలి. శరీరాన్ని చల్లబరచడానికి, శరీరంలోని నీరు విడుదల అవుతుంది. దీనివల్ల డీహైడ్రేషన్ మరియు వడదెబ్బ వస్తుంది అని చారకొండ మోహన్ కుమార్ అన్నారు. బయటకు వెళ్ళినప్పుడు ఇండోర్ హీట్ స్ట్రోక్ ఎంత ప్రమాదకరమో వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇరుకైన గదులలో కిటికీలు మరియు తలుపులు మూసి ఉంచవద్దు, మీరు వాటిని మూసివేసి ఉంచితే ఉష్ణోగ్రత పెరుగుతుంది. కిటికీలు మరియు తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉండాలి. వేడి గాలి లోపలికి రాకుండా తడి కర్టెన్లు వేయాలి. గది ఉష్ణోగ్రత పెరిగితే, దానిని చల్లబరచడానికి ఫ్యాన్లు, ఏసీలు మరియు కూలర్లు ఆన్ చేయాలి. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. డీహైడ్రేషన్ ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తీసుకోకూడదని సూచించబడింది. తీవ్రమైన ఎండలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. రోజుకు కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కాటన్ దుస్తులు ధరించాలి. కిటికీలు మరియు తలుపులు తెరిచి ఉంచాలి. నేరుగా వేడి గాలి లోపలికి రాకుండా కర్టెన్లు కట్టాలి. అవసరమైతే, చల్లని గాలి కోసం తడి కర్టెన్లు, థర్మోకోల్ మరియు షీట్లను కిటికీలకు కట్టాలి. వృద్ధులు ఎక్కువగా మజ్జిగ మరియు నిమ్మరసం తీసుకోవాలి. వడదెబ్బకు గురైన పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఎక్కువగా పండ్ల రసాలు తీసుకోవాలి. వడదెబ్బకు కూల్ డ్రింక్స్ అస్సలు తాగవద్దు. వీలైనంత వరకు మీరు వడదెబ్బకు గురైతే, మీ శరీరాన్ని తడి గుడ్డతో తుడవండి. మీ ఇంటిని చల్లగా ఉంచండి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత 99 డిగ్రీల ఫారెన్‌హీట్ దాటితే, చెమట రూపంలో నీరు పోతుంది. దీనివల్ల వ్యక్తి డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు, వడదెబ్బకు గురైన వ్యక్తి కోమాలోకి కూడా వెళ్ళవచ్చు. మీ ఇంటిని వీలైనంత చల్లగా ఉంచండి. డీహైడ్రేషన్‌తో బాధపడుతున్న వ్యక్తులు శీతల పానీయాలను తినకుండా ఉండాలి మరియు నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు మరియు ఓఆర్ఎస్ వంటి ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఈ సందర్భంగా చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.



# హైదరాబాద్ బంజారాహిల్స్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు అయిన శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆఫీసులో

**జాతీయ ఆదివాసి రాజ్యాంగ హక్కుల సాంస్కృతిక పరిరక్షణ సమన్వయ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో**

**మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా షెడ్యూల్ ఏరియాలలోఆదివాసీల ఎదుర్కొంటున్న సమస్యలనువివరించడం జరిగింది**

**పలు డిమాండ్స్**

**అఖిల భారత ఆదివాసీ రాజ్యాంగ హక్కులు సాంస్కృతిక పరిరక్షణ సమన్వయ కమిటీ**

**ఆదివాసీ రాజ్యాంగ హక్కులు సంస్కృతి పరిరక్షణ**

**ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసీల ప్రధాన డిమాండ్లు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 19.**

ఆదివాసీ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సంస్కృతి రక్షణ1. షెడ్యూల్డ్ ప్రాంతాల పరిరక్షణ: దేశంలోని 5వ మరియు 6వ షెడ్యూల్ ప్రాంతాలను కట్టుదిట్టంగా పరిరక్షించాలి. 2. 1/70 చట్టం అమలు: షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అమలులో ఉన్న 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. అదేవిధంగా, దేశవ్యాప్తంగా అన్ని 5వ షెడ్యూల్ ప్రాంతాలకు దీనిని విస్తరించాలి. 3. స్థానికులకు 100% ఉద్యోగాలు: సుప్రీంకోర్టు +.గా.వీం.చీశీ. 3ను రద్దు చేసిన నేపథ్యంలో, దానికి ప్రత్యామ్నాయ చట్టాన్ని తీసుకువచ్చి, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు 100% ఉద్యోగావకాశాలు కల్పించాలి. 4. అటవీ హక్కుల చట్టం 2006 పరిరక్షణ: కేంద్ర ప్రభుత్వం 2022లో చేసిన సవరణల వల్ల ఆదివాసీలు నష్టపోతున్నారు. ఈ సవరణలను వెంటనే ఉపసంహరించాలి. అదేవిధంగా, ఆదివాసీల పోడు భూములకు సంపూర్ణ రక్షణ కల్పిస్తూ అటవీ హక్కుల చట్టాన్ని బలపరచాలి. 5. ఆదివాసీలకు ప్రాధాన్యత: ఆదివాసీ ప్రాంతాల్లో ఉద్యోగాలు, ఆర్థిక అవకాశాలు, రాజకీయ భాగస్వామ్యంలో ఆదివాసీలకే ప్రాధాన్యత ఇవ్వాలి. 6. పెసా చట్టం అమలు:పెసా (పిస ) చట్టాన్ని అవసరమైన సవరణలతో, “మా ఊరు మా రాజ్యం” సూత్రంతో పూర్తిస్థాయిలో అమలు చేయాలి. 7. పోలవరం నిర్వాసిత హక్కులు:పోలవరం ప్రాజెక్ట్ వల్ల నిర్వాసితులవుతున్న సుమారు 3 లక్షల ఆదివాసీల హక్కులు, చట్టబద్ధ రక్షణలు పూర్తిగా అమలు చేయాలి. 8. గోదావరి పరివాహక అభివృద్ధి:గోదావరి పరివాహక ప్రాంతంలోని గిరిజన వనరులను పరిరక్షించి, వాటి ద్వారా వచ్చే ఆదాయంతో ఆదివాసీ గ్రామాల అభివృద్ధి చేయాలి. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ 9. ప్రత్యేక మత కోడ్ (రిలీజియన్ కోడ్ ) ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం జనగణన 202728లో ఆదివాసీలకు ప్రత్యేక మత కోడ్ ఏర్పాటు చేయాలి. 10. మాతృభాషకు గుర్తింపు: ఆదివాసీల మాతృభాష కోయతూర్ (కోయ )”ను 8వ షెడ్యూల్‌లో చేర్చి రక్షణ కల్పించాలి కార్యక్రమాలు మే 6 హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సెమినార్ జూన్ నెలలో జాతీయ స్థాయి సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. చందా లింగయ్య దొర జాతీయ అధ్యక్షులు,పొడుగు శ్రీనాద్ రాష్ట్ర కో-ఆర్డినేటర్,పాయం సత్యనారాయణ రాష్ట్ర అధ్యక్షులు, గోండ్వాన సంక్షేమ పరిషత్,మడావి నర్సింగరావు రాష్ట్ర కన్వీనర్, రాజు గోండ్వాన సమితి, రమణాల లక్ష్మయ్య జాతీయ కన్వీనర్, తుడుం దెబ్బ,వజ్జ నర్సింహరావు రాష్ట్ర నాయకులు, ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం,కబ్బాక శ్రావణ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తుడుం దెబ్బ,కుర్సింగా వేను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తోటి సంఘం,వర్స శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి, తుడుం దెబ్బ,షెడ్మికీ సంజీవ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, తోటి సంక్షేమ సంఘం తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 19.**

హైదరాబాదులో మైనర్ శస్త్ర చికిత్స అనంతరం పక్షం రోజుల తర్వాత కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్న శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు ఆదివారం పలువురు వినతి పత్రాలు సమర్పించారు. స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్ కు చేరుకున్న ఆయనను కలిసేందుకు పలువురు వచ్చారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పోడు భూములు రహదారులు డ్రైన్లు తాగునీటి సమస్యలపై పెద్ద ఎత్తున వినతులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో ఇప్పటికే మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశామని, నియోజకవర్గంలోని పట్టణాలు గ్రామాలు పల్లెలు మొదలుకొని అభివృద్ధి పదములో నడిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత సమస్యలపై ఇప్పటికే అసెంబ్లీలో పలుమార్లు మాట్లాడానని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా,మేయర్ మూడ్ గణేష్, నాయకులు ముత్యాల విశ్వనాథం, కంచర్ల జమలయ్య, వేషం శెట్టి పూర్ణ చంద్ర రావు, చలిగంటి శ్రీనివాస్ వాసిరెడ్డి మురళి , కార్పొరేటర్లు సర్పంచులు, మహిళా నాయకురాలు రత్నకుమారి లక్ష్మి షాహిన్ ఇస్కాఫ్ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు



# ఎంఈఓను బెదిరించిన బాలయేసు పాఠశాల కరెస్పాండెంట్ జేసురాజు

## కేసు నమోదు చేసిన దేవరుప్పుల పోలీసులు

**జనగామ జిల్లా, ఏప్రిల్19(నేషనలిస్ట్ వాయిస్ ):**

దేవరుప్పుల మండలకేంద్రంలో ఉన్న బాలయేసు ప్రయివేట్ పాఠశాలలో ఆదివారం కూడా క్లాసులు నిర్వహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దేవరుప్పుల మండల విద్యాశాఖ అధికారి జి కళావతికి ఫిర్యాదు రావడంతో ఆదివారం పరిశీలించడానికి బాలయేసు పాఠశాలకు వెళ్లారు. రామకృష్ణ అనే ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠం చెబుతూ ఉండగా తరగతి గదిలోకి వెళ్లిన కళావతి విద్యార్థులతో మాట్లాడుతున్నారు. అదే సమయంలో పాఠశాల కరస్పాండెంట్ జేసురాజు తరగతి గదిలోకి వచ్చి విద్యార్థులు ‘మీరెవరూ ఈమెతో మాట్లాడవద్దని, వెంటనే వెళ్లిపోండని..‘పిల్లలను పంపించి ‘నువ్వు ఎవరు ఇక్కడికి రావడానికి? ఇది నా ఇల్లు..నా ఇష్టం..‘అంటూ దాడికి ప్రయత్నించారు. సిఆర్పి యాకస్వామి అడ్డుకో పోగా ‘నీకు మేడం..నాకు కాదు..‘అంటూ దుర్భషలాడాడు. ఫొటోస్ తీస్తున్న సిఆర్పి చేతి నుండి ఫోన్ లాక్కున్నారు. ఎస్సైకి ఫోన్ చేయమని కళావతి సిఆర్పికి చెప్పగా నా ఫోన్ లాక్కొని పగలగొట్టే ప్రయత్నం చేశారు.‘నువ్వు ఒక లేడీవా?‘ అంటూ అసభ్యంగా మాట్లాడాడు.‘నీ సంగతి చెబుతాను..‘అంటూ బెదిరించారు. అక్కడినుండి స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన ఎంఈఓ కళావతి ‘ప్రభుత్వ అధికారి నైనా నన్ను విధులు ఆటంకపరిచి దుర్భషలాడి బెదిరించిన బాలయేసు స్కూల్ కరస్పాండెంట్ జేసురాజుపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని‘ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా వై.శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక

## మంత్రులకు నాయకులకు కృతజ్ఞతలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19(నేషనలిస్ట్ వాయిస్ ):**



కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధిగా వై.శ్రీనివాసరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మల్లు భట్టి విక్రమార్కకి, తుమ్మల నాగేశ్వర్ రావుకి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకి, రాష్ట్ర జిల్లా నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులందరికి శ్రీనివాస్ రెడ్డి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

# జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19(నేషనలిస్ట్ వాయిస్ ):**



జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆదివారం వ్యవసాయ శాఖ ఏడీఏలు ఏవోలు ఏఈవోలు మీ సేవ కేంద్రాల మేనేజర్లతో గూగుల్ మీట్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడి) కేటాయించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టబడినట్లు తెలిపారు. భూమి కలిగిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్య వివరాలు వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీ రూపొందించబడుతుందని చెప్పారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ రికార్డులను రైతుల ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీ జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయడం ద్వారా ఎటువంటి కొత్త చట్టబద్ధ యాజమాన్య హక్కులు కల్పించబడవని స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రభుత్వ రికార్డులలో ఉన్న భూ వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేయడం జరుగుతుందని ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం తదుపరి విడతల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. రాబోయే వర్షాకాలం సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, మొక్కజొన్న, పత్తి, ధాన్యం కొనుగోలు, యూరియా ఇతర ఎరువుల పంపిణీకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని స్పష్టం చేశారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని లేక సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు మీసేవ కేంద్రాల వారు తమ పరిధిలోని ప్రతి రైతుకు అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.


# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా వై.శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక

## మంత్రులకు నాయకులకు కృతజ్ఞతలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19(నేషనలిస్ట్ వాయిస్ ):**

కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధిగా వై.శ్రీనివాసరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మల్లు భట్టి విక్రమార్కకి, తుమ్మల నాగేశ్వర్ రావుకి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకి, రాష్ట్ర జిల్లా నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులందరికి శ్రీనివాస్ రెడ్డి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.




# భద్రాద్రి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తాం

## -బీఆర్ఎస్ నాయకులు బీమా శ్రీధర్ -ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19(నేషనలిస్ట్ వాయిస్ ):**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధితో ముందుకు వెళ్లడంతో పాటు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర నాయకత్వంలో పనిచేస్తామని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం కొత్తగూడెం భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా శ్రీధర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో అన్ని రంగాలు అభివృద్ధిలో ముందున్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒకటి కూడా సక్రమంగా అమలు చేయలేని పరిస్థితి ఉందన్నారు. కెసిఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులకు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని స్పష్టం చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, కార్పొరేటర్ భీమా శ్రీవల్లి, కార్పొరేటర్ సాగర్, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, గోపి గౌడ్, ఎండీ ఫిరోజ్, వరుణ్, కాసుల కిరణ్, సురేష్, రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ బాధవత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు బండారి రుక్మేందర్, అంబుల వేణు, విజయ్, బీఆర్ ఎస్ నాయకులు వేమూరి శివ, మాదాసు పద్మ, సునీత, జూలూరి రాజేష్, పాషా, సర్పంచ్ శ్రీకాంత్, బలరాం, బొండుగుల శ్రీధర్, హైమాత్, కన్నీ, రజనీకాంత్, బత్తుల శ్రీను, సచిన్, కరాటే శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోసం రాత్రిళ్లు నిద్రలేక రైతులు...

## సమయానికి కరెంట్ ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్

**ఏప్రిల్ 19 ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఏర్గట్ల మండల కేంద్రంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సమయపాలన లేకుండా కొనసాగుతుండటంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏర్గట్ల సబ్‌స్టేషన్ అధికారులను కలిసి, అనిశ్చిత విద్యుత్ సరఫరా వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, వినతి పత్రం అందజేశారు. దీనిపై అధికారులు పై అధికారుల ఆదేశాల మేరకే సరఫరా చేస్తున్నామని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పూర్ణానందం మాట్లాడుతూ, గతంలో విద్యుత్ సరఫరాకు నిర్దిష్ట సమయం ఉండేదని, దానివల్ల రైతులు తమ వ్యవసాయ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించుకునేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు రాత్రి సమయంలో కరెంట్ కోసం నిద్ర పోగొట్టుకుని పొలాల వద్దే వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని అన్నారు. గతంలో సాయంత్రం 4.30 గంటలకు లేదా అర్ధరాత్రి 12 గంటలకు సరఫరా అయ్యే విద్యుత్, ఇప్పుడు ఒక రోజు 2 గంటలకు, మరొక రోజు 3 లేదా 5 గంటలకు అందుతుండటంతో తీవ్ర అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అనవసర విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని విమర్శించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, కనీసం ఇప్పటికైనా ఒక నిర్దిష్ట సమయానికి ఎలాంటి అంతరాయం లేకుండా స్థిరమైన విద్యుత్ సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొలిపాక ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, ప్రవీణ్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం

## రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్(సిఐటియు)నిర్ణయం

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19(నేషనలిస్ట్ వాయిస్ ):**



ఆర్టీసీ పరిరక్షణ కార్మికుల సంక్షేమం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం అవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఆర్టీసీ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. స్థానిక టీచర్స్ భవన్లో ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు మందా నరసింహరావు, ఆర్టీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రీజియన్ నాయకులు యాస నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీ ప్రైవేటు వ్యక్తుల చేతులకు వెళ్ళనీయకుండా ప్రభుత్వం ఆధీనంలో ఉండే విధంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రతి కార్మికునీ యొక్క ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని సమ్మెకు సిద్ధం అయ్యేలా కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడి నిర్ణయించాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సాచివేత ధోరణి సరైంది కాదన్నారు. వేతన సవరణ చేయాలన్నారు. ఆర్టీసీలో నూతన ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలన్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాల ప్రాధాన్యత గుర్తిస్తామని చెప్పిన విషయం కాంగ్రెస్ ప్రభుత్వం మరచిందన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుండా వారంతట వారే ఉద్యోగాన్ని వదిలి వెళ్లేలా ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు సాగాలని వారు అన్నారు. ఆర్టీసీ సంస్థలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్డబ్ల్యూఎఫ్ నాయకత్వంలో దశలవారి ఆందోళన పోరాటలను నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రధాన పోరాటాలు కొనసాగిస్తున్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ సంఘ నాయకత్వానికి తెలియజేయకుండా సంప్రదింపులు చేయకుండా సమ్మె నోటీసులు ఇచ్చిన కొన్ని కార్మిక సంఘాల నాయకత్వం వైఖరి సరైనది కాదని వారన్నారు. ఐక్య పోరాటాలకు వేదికగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ సిఐటియు నాయకత్వంలో గత అనేక సమ్మెల విజయవంతం అయ్యాయని సదరు కార్మిక సంఘాలకు గుర్తు చేశారు. సమ్మె విజయవంతం కోసం ఆర్టీసీ కార్మికులను చైతన్యవంతం చేయకుండా వారందరినీ సమ్మెకు సన్నద్ధం చేయకుండా కార్మిక యూనియన్లు ప్రజాసంఘాల మద్దతు కూడగట్టకుండా సరాసరి సమ్మెకు పిలుపునివ్వడం నిజమైన సమ్మెను విచ్చిన్నం చేయడమేనని వారన్నారు. సమ్మె చేయాలని పిలుపు ఇచ్చిన ప్రజా కార్మిక సంఘాలకు ఆర్టీసీ కార్మిక సంఘాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని సమ్మె విజయవంతం కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ సిఐటియు కూడా సంపూర్ణ మద్దతు తెలుపుతుందని వారన్నారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం ఐక్యంగా సమ్మెకు దిగాలని జేఏసీ నాయకత్వానికి సూచన చేశారు. కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటానికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్, టియుసిఐ జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్, ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గౌను నాగేశ్వరరావు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు నాగకృష్ణ తదితరులు పాల్గొని ఆర్టీసీ సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్మికులకు అండగా ఉంటామని ఏ సమస్య వచ్చినా అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా సమ్మెకు ముందు బాసటగా నిలుస్తామని వారు పిలుపునిచ్చారు. సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రౌండ్ టేబుల్ సమావేశనికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ కొత్తగూడెం డిపో అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు కుమార్, కేశవరావు, ఐ.వెంకటేశ్వర్లు, నజీర్, పియల్ రావు, సతీష్, రాంబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభకు నూతన నాయకత్వం!

## -లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ఏకగ్రీవ ఎన్నిక-తూప్రాన్‌లో ఘనంగా హర్షధ్వానాల మధ్య ఘనంగా ప్రమాణ స్వీకారం

**తూప్రాన్, ఏప్రిల్ 19. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**


మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా తూప్రాన్ పట్టణానికి చెందిన ప్రముఖుడు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఘనంగా ప్రమాణ స్వీకారం చేయగా, సభా ప్రాంగణం నిండా హర్షధ్వానాలు మార్మోగాయి. సేవలతో నిలిచిన నాయకుడు -- సభలో ప్రశంసల వర్షం నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా తూప్రాన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్‌గా తూప్రాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగావివిధ హోదాల్లో రవీందర్ గుప్త చేసిన సేవలను వక్తలు కొనియాడారు. సామాజిక సేవలో ఆయన చూపిన నిబద్ధత ప్రత్యేకంగా ప్రశంసలు అందుకుంది. అన్ని వర్గాల మద్దతు -- ప్రజల విశ్వాసానికి ప్రతీక అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ఎదిగిన నాయకుడిగా రవీందర్ గుప్త కీర్తి ప్రతిష్టలు పొందారు. ఆయన నాయకత్వంలో ఆర్యవైశ్య మహాసభ మరింత అభివృద్ధి చెందుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. “సంఘ అభివృద్ధే నా లక్ష్యం” -- నూతన అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం అనంతరం రవీందర్ గుప్త మాట్లాడుతూ:“ఆర్యవైశ్య సమాజ ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తాను” అని స్పష్టం చేశారు. భారీగా తరలివచ్చిన నాయకులు -- శుభాకాంక్షల వెల్లువ ఈ కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు, సంఘ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. “సేవే లక్ష్యం -- నాయకత్వం దిశగా మరో అడుగు”



# మెదక్ జిల్లాలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త

**-లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ఘనంగా ప్రమాణస్వీకారం -ప్రమాణ స్వీకారానికి తండోప తండాలుగా తరలివచ్చిన అభిమానులు**

**తూప్రాన్, ఏప్రిల్, 19. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా తూప్రాన్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. సేవా ప్రస్థానానికి గుర్తింపుసమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ రవీందర్ గుప్త చేసిన సేవలను విశేషంగా కొనియాడారు.నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గాతూప్రాన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్గాతూప్రాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగావివిధ బాధ్యతల్లో ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారని పేర్కొన్నారు. అన్ని వర్గాల మద్దతుతో ఎదిగిన నాయకుడులయన్ పల్లెర్ల రవీందర్ గుప్త అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతుతో కీర్తి ప్రతిష్టలు పొందారని, ఆయన నాయకత్వంలో ఆర్యవైశ్య మహాసభ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్న అధ్యక్షుడు ఈ సందర్భంగా రవీందర్ గుప్త మాట్లాడుతూ, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, ఐక్యత, సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు, సంఘ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# తూప్రాన్ లో ఆధ్యాత్మిక మహోత్సవ వైభవం

**గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు ఆరంభం**






**తూప్రాన్, ఏప్రిల్ 19 (మనకర్తవ్యం ప్రతినిధి):**

తూప్రాన్ పట్టణం ఆధ్యాత్మిక ఉత్సా హంతో కళకళలాడింది. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు ఆదివారం గోమాత పూజతో ఘనంగా ప్రారంభ మయ్యాయి. గ్రామమంతా భక్తి భావంతో నిండిపోగా, ప్రతి వీధి దేవాలయంగా మారినట్టు దర్శనమిచ్చింది. ఉదయం ప్రారంభమైన గో పూజలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి శోభాయమానమైన అలంకరణతో అర్చనలు నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ఆలయం పవిత్రతతో మారుమ్రోగింది. భక్తులు తల్లిని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.

**యజ్ఞశాలలో పుణ్య కర్మలు...**

ఉదయ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా నిర్మించిన యాగశాలలో యజ్ఞయాగాదులు ఘనంగా నిర్వహించారు. హోమ గుండాల నుండి వెలువడిన పవిత్ర ధూమాలు వాతావరణాన్ని మరింత పావనంగా మార్చాయి. "లోక కళ్యాణం -- సమాజ శ్రేయస్సు" కోసం జరిగిన ఈ యజ్ఞం భక్తుల హృదయాల్లో విశేష భక్తి భావాన్ని నింపింది.

**ఆలయ ప్రాంగణం అందాల వేదిక...**

రంగురంగుల విద్యుత్ దీపాలతో వెలిగిపోయిన ఆలయం, స్వాగత తోరణాలు, భగవద్వజాలు, చలువ పందిరులతో అద్భుతంగా అలంకరించారు. గౌడ సంఘం సభ్యులను కాషాయ కండువాలతో ఘనంగా సన్మానించడం విశేష ఆకర్షణగా నిలిచింది.

**సాయంత్రం పోచమ్మ బోనాలు -- భక్తి పరవశం**

సాయంత్రం గ్రామ దేవత పోచమ్మ తల్లికి భక్తులు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించారు. డప్పుల మోతతో ఊరంతా మారుమ్రోగగా, పోతరాజుల విన్యాసాలు, దండకాలు, జానపద గీతాలు ఉత్సవానికి మరింత ఉత్సాహాన్ని తెచ్చాయి. మహిళలు పునకంతో శిగం ఊగుతూ లయబద్ధంగా నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.


**భక్తి, భాష్పాలు, ఆనందం...**

భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటూ తల్లిని ప్రార్థించారు. కొందరి కళ్లలో ఆనందభాష్పాలు మెరిసి, తల్లి కృపకు కృతజ్ఞతలు తెలిపారు. "అమ్మ తల్లి అనుగ్రహం తో గ్రామం సుఖశాంతులతో ఉండాలి" అని ప్రార్థనలు గగనాన్నంటాయి.

**"భక్తి వెల్లువలో తూప్రాన్... పోచమ్మ బోనాలతో ఊరు ఊరంతా ఒక్కటై ఆధ్యాత్మిక కాంతిలో మునిగింది"**

**"రేణుక ఎల్లమ్మ తల్లి కృపతో గ్రామానికి శాంతి, సుభిక్షం చేకూరాలని భక్తుల ఆకాంక్ష"**

**"డప్పుల మోతలో దేవీ మహిమ... బోనాల జాతరలో భక్తి పరాకాష్ట"**





# పీఎం మోడల్ స్కూల్‌లో ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్షలు.

**నిజామాబాద్ జిల్లా**

సిరికొండ మండల కేంద్రంలోని పీఎం మోడల్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. 6వ తరగతిలో 102 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 85 మంది విద్యార్థులు అనారయ్యారని,7 నుండి 10 తరగతి ప్రవేశ పరీక్షకోసం 78 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 59 మంది విద్యార్థులు పరీక్ష రాసారని మిగిలిన విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ప్రిన్సిపల్ రాజేష్ రెడ్డి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఉదయం ఆరవ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం ఏడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించామన్నారు.ఈ పరీక్షల నిర్వహణలో సహకరించిన పోలీసు, ఆరోగ్య శాఖ సిబ్బందికి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పరీక్షలను పర్యవేక్షించిన మండల విద్యాధికారి (ఎం,ఈ,ఓ) కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సర్పల్లి తండాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

**నిజామాబాద్ జిల్లా**

సిరికొండ మండలంలోని పెద్ద వాల్గోట్ సరిపల్లి తండా గ్రామంలో ఆదివారం పిఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సీఈఓ గిరి ఈ కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు పంట విక్రయాలపై సూచనలు ఇచ్చారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు న్యాయమైన ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరిపల్లి తండా సర్పంచ్ చందర్ నాయక్, పెద్ద వాల్గోట్ సర్పంచ్ వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ రాము, కళ్యాణ్, కిసాన్ కేత్ నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆకాల వడగళ్ల వాన...

## సిరికొండలో రైతులపై ప్రకృతి విరుచుకుపాటు.

**నిజామాబాద్ రూరల్ సిరికొండ.**

సిరికొండ మండలంలోని సిరికొండ, కొండూరు,రావుట్ల గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన కురిసి పంటలను తీవ్రంగా దెబ్బతీసింది. కోత దశలో ఉన్న వరి పంట నేలకొరిగి తడిసి పోవడంతో రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు.ఒక్కసారిగా కురిసిన ఈ వర్షంతో ఏడాది శ్రమ వృథా అయిందని రైతులు వాపోతున్నారు. కొన్ని చోట్ల చెట్లు విరిగిపడటంతో పాటు విద్యుత్ సరఫరా కూడా అంతరాయం కలిగింది.అప్పులు చేసి పంటలు వేసిన తమకు ఈ నష్టం తట్టుకోలేనిదని రైతులు చెబుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.







# గొప్ప కొండబాబు యాదవ్ ఆధ్వర్యంలో లిఇంటింటా కాంగ్రెస్ జెండా

## జయహో కాంగ్రెస్

**నేషనలిస్ట్ వాయిస్ రంపచోడవరం అల్లూరి సీతారామరాజు ఏప్రిల్ 19**



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొల్లేరు గొంప కొండబాబు యాదవ్, ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహిస్తాము ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గొంప కొండబాబు యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 25తారీకు నుండి"ఇంటింటికి కాంగ్రెస్ జెండా అనే నినాదంతో నియోజకవర్గ మొత్తం జెండా పండుగగా నిర్వహిస్తాం"ఈ కార్యక్రమాన్ని గంగవరం మండలం మా మొల్లేరు స్వగ్రామునందు ఓం శ్రీ కాటు మహేశ్వర స్వామి, బంగారు పాపయ్యమ్మ వారిచే ఆలయంలో పూజలు జరిపించి అదే గ్రామంలో అంబేద్కర్ నగర్ వీధి నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాల వైఫల్యం ప్రజలకు తెలియజేస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పరిచే విధంగా ప్రజలను సన్నద్ధం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు గిడుగు రుద్రన్న గారి యువసేన గొంప కొండబాబు యాదవ్ రంపచోడవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మొల్లేరు...

# ఉదయిస్తున్న వేళ- అస్తమించిన రెండు నిండు ప్రాణాలు

**ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు. తల్లి కుమారుడు మృతి.**

**నేషనలిస్ట్ వాయిస్ . ఏప్రిల్ 19.అడ్డాకుల.**

మహబూబ్ నగర్ జిల్లా,అడ్డాకుల మండల శివారు, ఆదివారం తెల్లవారుజామున సుమారు 6::15 కు, హెచ్ పి.పెట్రోల్ బంక్ సమీపాన జాతీయ రహదారి 44 పైన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని(TN.52M.1776) వెనక నుంచి కారు(TS.32E.6167)ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న తల్లి, కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా, భర్తకు తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. ప్రమాద ఘటనపై ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం... వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం, కంచిరావుపల్లి చెందిన ప్రకాష్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో దైవ దర్శనం నిమిత్తం యాదగిరిగుట్టకు నేడు(ఆదివారం)ఉదయం బయలుదేరినట్టు తెలిపారు. అడ్డాకుల శివారు లోని హెచ్ పీ. పెట్రోల్ బంక్ సమీపాన తెల్లవారుజామున 6:15 నిముషాలకు జాతీయ రహదారిపై యూపీ రాష్ట్రానికి చెందిన అరటి పండ్ల లోడుతో ఆగి ఉన్న లారీని, వెనకనుంచి కారు బలంగా డీ కొట్టడంతో ప్రమాదం జరిగిందన్నారు. కారులో ప్రయాణిస్తున్న నందిని తో పాటు, నాలుగు నెలల కుమారుడు కన్నయ్య అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడిన భర్త ప్రకాష్ రెడ్డిని 108 అంబులెన్సు లో వెంటనే వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, కారులో ఇరకుపోయిన మృత దేహాలను అతి కష్టం మీద బయటకి తీసి, మహబూబ్ నగర్ మార్చురికి తరలించారు. యాక్సిడెంట్ జరిగిన వెంటనే స్వామీ పాతాళ పోలీస్ వారికి, టోల్గేట్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటా హుటిన సంఘటన చేరుకొని ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడ్డాకుల ఎస్ఐ తెలిపారు.

# వడగళ్ల వానతో తెలంగాణ చౌరస్తాలో వృక్షం నేలకొరిగింది...

**నిజామాబాద్ జిల్లా**

సిరికొండ మండల కేంద్రంలో కురిసిన ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వానకు తెలంగాణ చౌరస్తా వద్ద భారీ వృక్షం ఒక్కసారిగా నేలకొరిగింది. ఈ ఘటనతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. వాహనదారులు, స్థానికులు కొద్దిసేపు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది. సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని వేగంగా స్పందించారు. రాకపోకలకు మరింత అంతరాయం కలగకుండా తక్షణమే చెట్టును జెసిబి సహాయంతో తొలగించి ట్రాఫిక్‌ను సవ్యంగా పునరుద్ధరించారు. వడగళ్ల వాన తీవ్రతకు చెట్లు కూలిపోవడం, కొన్నిచోట్ల చిన్నపాటి అంతరాయాలు ఏర్పడడం గమనార్హం. అధికారులు సమయానికి స్పందించి సమస్యను పరిష్కరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.



# మొలంగూర్ 4వ వార్డులో మురికి కాలువల సమస్య తీవ్రం

## - వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

**శంకరపట్నం , ఏప్రిల్ 19 (నేషనలిస్ట్ వాయిస్ ):**

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని 4వ వార్డులో మురికి కాలువల సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. కాలువలు చెత్తతో నిండిపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి, పరిసర ప్రాంతాల్లో అసహ్యకరమైన దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ప్రజల వివరాల ప్రకారం, గత కొన్ని నెలలుగా కాలువల శుభ్రపరిచే పనులు నిర్లక్ష్యంగా సాగుతున్నాయి. మురుగు, ప్లాస్టిక్ చెత్త పేరుకుపోవడంతో నీటి ప్రవాహం పూర్తిగా ఆగిపోయింది. ఈ పరిస్థితుల వల్ల దోమలు విపరీతంగా పెరిగి, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కొంతమంది ఇప్పటికే జ్వరాలు, చర్మ వ్యాధులతో బాధపడుతున్నారని సమాచారం. గ్రామస్తులు పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు, సంబంధిత 4వ వార్డు సభ్యునికి ఫిర్యాదులు చేసినప్పటికీ, శాశ్వత పరిష్కారం అందించలేదని ఆరోపిస్తున్నారు. అప్పుడప్పుడు తాత్కాలికంగా శుభ్రపరిచే పనులు చేపట్టినా, కొన్ని రోజులకే మళ్లీ అదే పరిస్థితి నెలకొంటోందని వారు అంటున్నారు. ప్రస్తుతం ప్రజలు అధికారులను వెంటనే



స్పందించి, కాలువలను పూర్తిగా శుభ్రపరచాలని, నీటి సరైన పారుదల కోసం శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు



తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన 16వ వార్డ్ కౌన్సిలర్ తుమ్మ రమేష్ కార్యకర్తలు

**ఏప్రిల్ 19చెన్నూర్ (నేషనలిస్ట్ వాయిస్ )ప్రతినిధి**

చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ లోకి వచ్చిన 16 వార్డు కౌన్సిలర్ తుమ్మ రమేష్ ,కాలానికి చెందిన అనేకమంది మరియు వివిధ వార్డులకు చెందిన 500 మంది ఆదివారం రోజు టిఆర్ఎస్ లో చేరారు పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు





# వరి కొయ్యలు దగ్ధం

**నేషనలిస్ట్ వాయిస్ (ధర్పల్లి)**

ధర్పల్లి శివారులోని దుబ్బాక రోడ్డు వైపుగల పంట పొలాల్లో ఆదివారం సాయంత్రం వరి కొయ్యలకు నిప్పు అంటుంది ట్రాన్స్ఫార్మర్ వద్ద నిప్పు రవ్వలు ఎగిసిపడటంతో ప్రమాదం సంభవించినట్లు తెలిసింది మంటల తీవ్రతని గమనించిన రైతులు ఫైర్ ఇంజన్ సిబ్బందికి సమాచారం అందించడంతో రూరల్ ఫైర్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు ఈ ప్రమాదంలో దమ్మన్నపేట గ్రామానికి చెందిన పంటపొలం కూడా దగ్ధమైనట్లు తెలిసింది పలువురు రైతులకు చెందిన సర్వీస్ వైర్లు పైపులు దగ్ధం అయ్యాయి







# పెబ్బేరులో 'చాయ్ కేఫ్' ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**పెబ్బేరు, ఏప్రిల్19 నేషనలిస్ట్ వాయిస్**

పట్టణంలోని యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'చాయ్ కేఫ్' ను ఆయన రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా వినూత్న పద్ధతుల్లో వ్యాపారాలు నిర్వహించడం శుభపరిణామన్నారు. పట్టణ ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన టీ మరియు అల్పాహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. స్వయం శక్తితో ఎదిగే యువతకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చివరగా కేఫ్ నిర్వాహకులు బాల గౌడ్, శివ, తిరుపతి, చిన్న మాట్లాడుతూ.. తమ విజ్ఞప్తి మేరకు విచ్చేసి కేఫ్‌ను ప్రారంభించిన చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, బుర్రమోని రాములు యాదవ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, రణధీర్ రెడ్డి, వినయ్, లక్ష్మణ్ నాయుడు, పెద్ద సంఖ్యలో స్థానికులు, యువత పాల్గొన్నారు.





# ఘోర రోడ్డు ప్రమాదం తల్లి శిశువు మృతి

**పెబ్బేరు ఏప్రిల్19 (నేషనలిస్ట్ వాయిస్ )**

మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండల శివారులో గల జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తల్లీ నాలుగు నెలల శిశువు అక్కడికక్కడే మృతిచెందగా తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన ప్రకాశ్ రెడ్డి కుటుంబంతో కలిసి కారులో యాదగిరిగుట్టకు బయలుదేరారు. మార్గమధ్యలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు బలంగా ఢీకొంది. ప్రమాదంలో నందిని(21), నాలుగు నెలల కుమారుడు కన్నయ్య అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన ప్రకాష్ రెడ్డిని వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ప్రముఖ వ్యాపారస్తులు పసుమర్తి నాగేశ్వరరావు మనుమడి పంచకట్టు వేడుకల్లో పాల్గొన్న

## రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 19.**

పాల్వంచ పట్టణంలోని ప్రముఖ వ్యాపారస్తులు, కాత్యాయిని రైస్ మిల్లు యజమాని పసుమర్తి నాగేశ్వరరావు, పద్మజల మనుమడు, పసుమర్తి సాయి సందీప్, దుర్గా మోనికల కుమారుడు శ్రీదామ్ ఆరుష్ కి పంచెకట్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాల్వంచ కె ఎస్ పి రోడ్, ఆడమ్స్ కాలేజీ రోడ్ లో గల కాత్యాయిని రైస్ మిల్లులో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆయన సతీమణి లి46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, చారుగుండ్ల దేవి ప్రసాద్, దోర్నాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. పాల్వంచ కెసిఆర్ నగర్ నివాసులు పావురాల రమేష్, లక్ష్మిల మనుమరాలు, మహేష్, ప్రియాంకల కుమార్తె గానవికి చెవులు కుట్టు వేడుక సందర్భంగా కొత్వాల పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లిదోర్నాల సతీష్, వీరాస్వామి, కృష్ణ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



# జి. పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాల వార్షికోత్సవం

**హైదరాబాద్,మెహిదిపట్నం: నేషనలిస్ట్ వాయిస్**


జి. పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాల చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరల లో ఉన్నారని విరంచి హాస్పిటల్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఫార్మా సూటికల్స్ గ్రావిటీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ బీరేంద్ర కుమార్ డేవిడ్ లు అన్నారు. మెహిదీపట్నంలో శనివారం జి. పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాల 30వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో విద్యార్థులకు ఎన్నో అవకాశాలు వారు పేర్కొన్నారు. కస్తూరి గాంధీ డిగ్రీ పీజీ కళాశాల ఎన్సిసి ఆఫీసర్ జయసుధ, జి పుల్లారెడ్డి చారిటీస్ ట్రస్ట్ చైర్మన్ జి రాఘవరెడ్డి, కళాశాల చైర్మన్ పి.సుబ్బారెడ్డి, కళాశాల ట్రెజరర్ ఏకాంబరెడ్డి ఈ వేడుకలలో జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. కళాశాల ప్రధానోపాధ్యాయులు బి మాధవరెడ్డి స్వాగతం ఉపన్యాసం చేస్తూ గత 30 సంవత్సరాలుగా కళాశాల సాధించిన విజయాలను వివరించారు. అనంతరం చదువులో క్రీడల్లో ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతేకాకుండా కళాశాలలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన వారికి బంగారం, వెండి పథకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# పేరూరు స్ఫూర్తి...రాష్ట్రానికి మార్గదర్శి...

## -75 ఏళ్ల ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి సందేశం-గ్రామానికి మినీ స్టేడియం హామీ..

## -పాఠశాల అభివృద్ధిలో భాగంగా ఇంటర్ అప్‌గ్రేడ్‌కు మాట..










దేవరకద్ర, ఏప్రిల్ 19 (నేషనలిస్ట్ వాయిస్ )

ఏడు దశాబ్దాల విద్యా వైభవాన్ని సాక్షిగా చేసుకుని పేరూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల వజ్రోత్సవ వేడుకలు ఆదివారం ఉత్సాహభరితంగా జరిగాయి.ఈ వేడుకతో గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగి పోయింది. వేలాదిమంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై కలిసిన ఈ అరుదైన సందర్భం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు ఉదయం 6 గంటలకు ప్రభాతబేరీతో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులతో పాటు గ్రామమంతా తిరిగారు.అంతరం పాఠశాల చేరుకొని 9:30 గంటలకు పాఠశాల ఆవరణలో వరుస లైన్ లో నిలబడి వందేమాతరం,జనగణమన, జయ జయహే తెలంగాణ గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నాడు చదువు నేర్పిన గురువులకు రెడ్ కార్పెట్ పరిచి పూర్ణకుంభంతో,పూలు వెదజల్లుతూ కోలాటాలతో సంపురంగా ఘన స్వాగతం పలికారు.ఈ వేడుకకు గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు,గ్రామ సర్పంచ్ శృతి అరవింద్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన మత్స్య శాఖల మంత్రి వాకిటి శ్రీహరి,దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...75 ఏళ్ల క్రితమే విద్య అవసరాన్ని గ్రహించి పాఠశాల స్థాపించిన నేత కీర్తిశేషులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కేకే రెడ్డికి దూరదృష్టి లేకపోయి ఉంటే ఈరోజు పేరూరు ఇంత ముందుండేది కాదని ,గ్రామ అభివృద్ధి చరిత్రను ఒక్కొక్కటిగా గుర్తు చేస్తూ మంత్రి మాట్లాడారు.నాడు రాష్ట్రంలో అనేక గ్రామాల్లో కరెంట్ రాకముందు...రోడ్లు లేకముందు... ఆసుపత్రులు లేకముందే ఈ ఊరు విద్య కోసం పోరాడింది. అదే ఈరోజు పేరూరుని ప్రత్యేకంగా నిలబెట్టింది అని వ్యాఖ్యానించారు.ఆ దిశగా కృషి చేసిన కేకే రెడ్డి సేవలను గుర్తుచేస్తూ సభలో చప్పట్లు కొట్టించారు.అంతేకాక అదే కుటుంబం నుంచి నేడు సర్పంచ్ గా శృతి అరవింద్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నికపై మంత్రి ప్రత్యేకంగా స్పందించారు.ఈరోజుల్లో రాజకీయాలు విభేదాలకు వేదిక అవుతున్నా... ఇంత పెద్ద గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవడం చిన్న విషయం కాదు... ఇది పేరూరు సంస్కృతి, ఐక్యతకు నిదర్శనం అని అన్నారు.ఇక అభివృద్ధి హామీలను మంత్రి స్పష్టంగా ప్రకటించారు.స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి కోరిక మేరకు ఈ వేదిక మీదే చెబుతున్నా... పేరూరుకు మినీ స్టేడియం ఖాయం. యువతకు క్రీడా వసతులు కల్పిస్తాం.ఈ పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం నా బాధ్యత అని ధీమాగా చెప్పారు.అంతేకాక మంత్రి భావోద్వేగంతో ఇంత పెద్ద కార్యక్రమానికి ఈరోజు నేను రాకపోయి ఉంటే... నా జీవితంలో ఒక గొప్ప క్షణాన్ని మిస్ అయ్యేవాడిని. పేరూరు చూపించిన ఈ ఐక్యత, ఈ విద్యాస్ఫూర్తి... రాష్ట్రానికి ఆదర్శం అని చెప్పారు.అనంతరం ఈప్రాంత అభివృద్ధిలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాత్రను కొనియాడుతూ... ఎవరు ఏది అడిగితే వారి కోసం కాదు... అడగకపోయినా అభివృద్ధి కోసం కష్టపడే నాయకుడు జిఎంఆర్ అని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రస్తావిస్తూ విద్య, సంక్షేమం, అభివృద్ధి,మూడు రంగాల్లో తెలంగాణను ముందంజలో నిలబెట్టే దిశగా ప్రభుత్వం దూసుకెళ్తోంది అని పేర్కొన్నారు. టీచర్లకు పెద్దఎత్తున బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా విద్యా వ్యవస్థలో మార్పు తీసు కొచ్చామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన బియ్యం, మెరుగైన వసతులు అందించడం ప్రభుత్వం కట్టుబాటని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, గ్రామ ప్రజలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యే పేరూరి బలం...

### డైమండ్ జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్

పేరూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల 75 ఏళ్ల డైమండ్ జూబ్లీ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...1950లోనే విద్య ప్రాధాన్యతను గుర్తించి పాఠశాల స్థాపించిన గ్రామ పెద్దలు, ముఖ్యంగా కే.కే రెడ్డి సేవలు చిరస్మరణీయం అన్నారు.పాఠశాలలో మ్యాథమెటిక్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలాగే మినీ స్టేడియం కోసం మంత్రి వాకిటి శ్రీహరిని కోరగా, మంత్రి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు 60 సైకిళ్లను పంపిణీ చేశారు.రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ టి జి సి పి ఆర్ సి చైర్‌పర్సన్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... పేరూరు పాఠశాలకు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశానని, నేడు 75 వసంతాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ప్రాణన రోజుల్లో శతజయంతి ఉత్సవాలు కూడా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ తప్పుడు ప్రచారం

## మహిళల హక్కులను కూడా రాజకీయ లాభాల కోసం వాడుకుంటున్న బీజేపీ:డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 19(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)


కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ చేస్తున్న తప్పుడు, దురుద్దేశపూరిత ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీని “మహిళా వ్యతిరేక పార్టీ”గా ముద్ర వేయడానికి బీజేపీ కావాలనే పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు.దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలో భాగంగానే ఈ అసత్య ప్రచారం సాగుతోందని ఆరోపించారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అయినప్పటికీ, మహిళా రిజర్వేషన్ల అమలును నియోజకవర్గాల పునర్విభజన (డెలిమిటేషన్) మరియు పార్లమెంట్, శాసనసభ స్థానాల పెంపుతో ముడిపెట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేస్తోందని విమర్శించారు.ప్రస్తుతం ఉన్న స్థానాల ఆధారంగానే మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా డిమాండ్ చేస్తోందని తెలిపారు. డెలిమిటేషన్ పేరుతో చిన్న రాష్ట్రాల హక్కులను దెబ్బతీసేలా, దేశ సమాఖ్య స్వరూపాన్ని బలహీనపరిచేలా బీజేపీ కుట్రలు పన్నుతోందని పేర్కొన్నారు.మహిళా రిజర్వేషన్ వంటి కీలక అంశాన్ని కూడా కేవలం రాజకీయ లాభాల కోసం వాడుకుంటూ, దేశవ్యాప్తంగా ప్రజలను మోసం చేయడానికి బీజేపీ తన చీకటి రాజకీయ ఎజెండాను అమలు చేస్తోందని సుగుణక్క తీవ్రంగా ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మహిళా సాధికారత, లింగ సమానత్వం, మరియు ప్రజాస్వామ్య అత్యున్నత సంస్థల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడంలో నిబద్ధతతో నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, డిసిసి కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ద్వారకా తిరుమల ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి: గడ్డమడుగు రవికుమార్

జీలుగుమిల్లి ఏప్రిల్ 19 (నేషనలిస్ట్ వాయిస్ )

ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన ఆలయ కమిటీ మెంబర్, జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమడుగు రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం జీలుగుమిల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కష్టానికి దక్కిన గుర్తింపు జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించినందుకు గాను అధిష్టానం తన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గతంలో జెడ్పిటిసిగా పనిచేసిన అనుభవంతో పాటు, పోలవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీ



జెండాను రెపరెపలాడించడంలో తన వంతు పాత్ర పోషించానని గుర్తు చేశారు. కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం క్షేత్రస్థాయిలో పనిచేశానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు:

పవన్ కళ్యాణ్ (ఉప ముఖ్యమంత్రి) అలాగే నాదెండ్ల మనోహర్ (ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి) మరియు కందుల దుర్గేష్ (పర్యాటక శాఖ మంత్రి) అలాగే చిర్రి బాలరాజు (పోలవరం ఎమ్మెల్యే), మద్దిపాటి వెంకట్ రాజు (గోపాలపురం ఎమ్మెల్యే),కోటికలపూడి చినబాబు(ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు) మరియు కరాటం రాంబాబు, కరాటం సాయి వంటి ముఖ్య నేతలకు, తనకు అండగా నిలిచిన జనసైనికులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.”రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ తరఫున ఏ పదవి ఇచ్చినా దానికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాను. ఆలయ పవిత్రతను కాపాడుతూ, భక్తుల సౌకర్యార్థం ట్రస్ట్ బోర్డులో చురుకైన పాత్ర పోషిస్తాను.” అంటూ

# సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి: కొవ్వాసు జగదీశ్వరి

## నేడు మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ.. సేవా కార్యక్రమాలకు శ్రీకారం

పోలవరం, ఏప్రిల్ 19 (నేషనలిస్ట్ వాయిస్ )

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ముందుకు వచ్చి పాల్గొనాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి పిలుపునిచ్చారు.ఆదివారం పోలవరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోమవారం రోజున ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా సమాజానికి మేలు చేసేలా పలు సేవా కార్యక్రమాలను రూపకల్పన చేశామని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం చేగొండి పల్లె పార్టీ కార్యాలయంలో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళలు స్వయం ఉపాధితో కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలన్నదే తమ ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.ఈ వేడుకల సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా క్రింది కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు: పేదలకు సహాయ సహకారాలు అందించడం.అలాగే రక్తదాన శిబిరాల ఏర్పాటు.మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాలు.అంతేకాకుండా ఈ బృహత్తర కార్యక్రమాలను విజయవంతం చేయడానికి పోలవరం నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు చంద్రబాబు అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. సీఎం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంఘీభావంగా, ఐక్యతతో ఈ వేడుకలను నిర్వహించి పార్టీ బలాన్ని చాటాలని జగదీశ్వరి పిలుపునిచ్చారు.




# అంగరంగ వైభవంగా నీలాద్రి కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 19 (నేషనలిస్ట్ వాయిస్ )

తాడేపల్లిగూడెం మండలంలోని నీలాద్రిపురంలో కొలువైన నీలాద్రి కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు రెండు రోజులుగా అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలను గోపూజ కార్యక్రమాలతో ప్రారంభించారు. గ్రామస్తులు ఆదివారం స్వామివారి ఆలయానికి 108 పాల బిందెలతో, పంచామృత కలశాలతో ఊరేగింపుగా తరలివచ్చారు. ఉత్సవ మూర్తులకు మూల విరాట్ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, నిత్య హోమాలు, శ్రీ వెంకటేశ్వర మూలమంత్ర సహిత వరలక్ష్మి హవనం, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పాలు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం విశ్వక్సేనారాధన పుణ్యాహవాచన బలిహరణ శ్రీ భూదేవి ది శ్రీదేవి సమేత శ్రీ నీలాదిరే వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ నెల 20న స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం భారీ అఖండ అన్న సమారాధన నిర్వహించనున్నామని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వేడంగి పవన్ శర్మ, ఏడిద ఫణికుమార్ ఆచార్యులు పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం విశేషం.



# వేడుకగా పైబోయిన వెంకట రామయ్య పుట్టినరోజు

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 19 (నేషనలిస్ట్ వాయిస్ )

జనసేన నాయకులు పైబోయిన వెంకటరామయ్య పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఆదివారం కోలాహాలంగా సాగాయి. పివిఆర్ యూత్ ఆధ్వర్యంలో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో పైబోయిన వెంకట్రామయ్య పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు భారీ ఎత్తున పాల్గొని పైబోయిన వెంకట్రామయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ నిట్ విద్యా సంస్థ ఎదురుగా పదేళ్లుగా పివిఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని వెంకట్రామయ్య స్వయంగా ప్రారంభించి పాదచారులకు మజ్జిగ పోశారు. అనంతరం పడాల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడబాల నారాయణమూర్తి, ఏఎంసీ చైర్మన్ చాపల రమేష్, నాయకులు మద్దాల మణికుమార్, పేరిచర్ల మురళీకృష్ణరాజు, అడబాల మురళి, తదితరులు పాల్గొన్నారు.



# చట్టాల పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమైనది

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 19 (నేషనలిస్ట్ వాయిస్ )

చట్టాల పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమైనదని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ హాలులో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు అభినందన పురస్కార కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి అప్పిరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను ప్రభావితం చేయగల సత్తా న్యాయవాదులకు మాత్రమే ఉందని ప్రశంసించారు. న్యాయవాదులు ఉన్నత విలువలు పాటిస్తూ సమాజ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టిన జూనియర్ న్యాయవాదులు సీనియర్ న్యాయవాదుల స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి అప్పిరెడ్డి మాట్లాడుతూ కోర్టు ఆడిటోరియం నిర్మాణానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. 3వ అదనపు సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు, ఖాళీ అయిన సబ్ జైల్ ప్రదేశాన్ని కోర్టు కోసం ఇచ్చే ప్రతిపాదనల ఫైలును త్వరితగతిన పరిష్కరించాలని, తాడేపల్లిగూడేన్ని జిల్లా జ్యుడీషియల్ హెడ్ క్వార్టర్ గా ప్రకటించాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడేన్ని జిల్లా జ్యుడీషియల్ హెడ్ క్వార్టర్ గా చేయటానికి కృషి చేస్తానని, కోర్టు అభివృద్ధి కోసం ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముందుగా కొత్తగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను సభకు పరిచయం చేశారు. అధ్యక్షుడు కొవ్వూరి అప్పిరెడ్డి,ఉపాధ్యక్షుడు జి. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాసరావు, సహ కార్యదర్శి పి. ప్రవీణ్ ప్రకాష్, ట్రెజరర్ కె. కనకదుర్గ మహాలక్ష్మి, స్పోర్ట్స్ సెక్రటరీ మద్దా శ్రీనుబాబు, లైబ్రరీ సెక్రటరీ ఉచ్చుల రాజేష్, కార్యవర్గ సభ్యులు తెన్నేటి జగ్జీవన్, దోనేపూడి సురేష్, ముత్తా సౌదామిని, బుద్ధ జాన్సీ రాణి, బురిడీ శ్రీనివాస్, ఎస్.వెంకట రామకృష్ణ, టి. లోకేశ్వరరావులు కొత్త గా ఎన్నుకోబడిన బార్ అసోసియేషన్ సభ్యులను సభకు పరిచయం చేశారు. వివిధ పదవులకు నియమించబడిన న్యాయవాదులు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కుసులూరి శివరామకృష్ణ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఇర్లపాటి మోషె, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా కాళ్ల లక్ష్మి, 2వ తరగతి మెజిస్ట్రేట్లుగా సుంకవల్లి శ్రీరామ్, జీవీవి సత్యనారాయణ మూర్తి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో గవర్నమెంట్ ప్లీడర్ (ఇరిగేషన్ ఒ ఐటీ)గా ఎలిశెట్టి సోమరాజు, కేంద్ర ప్రభుత్వ ప్లీడర్‌గా డా. పొట్నూరి చింతలపాటి లక్ష్మి, డాక్టర్ హరిదాస్ రవీంద్ర కుమార్ తదితరులను గౌరవ ఎంఎల్‌ఏ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను న్యాయవాదులు భారీ గజమాల, సాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాసరావు, న్యాయవాది కూనిరెడ్డి శ్రీనివాసు లు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కేకే. హర నాథ, ముద్దన శ్రీనివాసరావు, ముళ్లపూడి శ్రీనివాసరావు, దొంతుకుర్తి శ్రీనివాస్, తోట సత్యనారాయణ, కె.సుబ్రహ్మణ్య శర్మ, మాకా శ్రీనివాసరావు, ముప్పిడి సురేష్ రెడ్డి, శ్రీనివాస్, జి. కే. దుర్గాదేవి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరిని ఖండించిన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి..

దేవరకద్ర ఏప్రిల్ 19 (నేషనలిస్ట్ వాయిస్ )



పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడాన్ని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, ఖండించారు. ఆయన ప్రజా వి క్షణం న్యూస్ తో మాట్లాడుతూ మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే ఈ చారిత్రాత్మక బిల్లుకు మద్దతు ఇవ్వకుండా కాంగ్రెస్ వ్యవహరించడం మహిళా వ్యతిరేక ధోరణికి నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని, “నారీ శక్తి వందన్ అధినియం” ద్వారా మహిళలకు రాజకీయంగా అవకాశం కల్పించాలని ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు.
కాంగ్రెస్ వెంటనే తన వైఖరిని మార్చుకొని మహిళలకు క్షమాపణ చెప్పి బిల్లుకు మద్దతు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ సమ్మెకు బీసీ ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

ఈనెల 22వ తేదీ బుధవారం జరగనున్న ఆర్టీసీ సమ్మెకు పరకాల బీసీ ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం పరకాల ఆర్టీసీ డిపో గేటు వద్ద వందలాది మంది కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతి నిధులు మాట్లాడుతూ, ఆర్టీసీ జేఏసీ చైర్మన్ నాయకత్వంలో జరుగుతున్న సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, యూనియన్లకు అనుమతి ఇస్తామని, పెండింగ్ లో ఉన్న పెన్షన్లు చెల్లిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. 2017, 21 సంవత్సరాలకు సంబంధించిన పెన్షన్ బకాయిలను ఇప్పటికీ చెల్లించలేదని, ప్రభుత్వ ఉద్యోగుల తో సమాన హక్కులు కల్పిస్తామని చెప్పిన హామీలు నెర వేర్చలేదని విమర్శించారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కార్మికులు అసహనం చెంది సమ్మెకు సిద్ధమయ్యారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం వరంగల్ రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య నాయకత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల డిపో అధ్యక్షుడు కట్టగాని దేవేందర్, కార్యదర్శి కాసగాని ప్రభాకర్, చీఫ్ అడ్వైజర్ బాబురావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, ఎం. నరేందర్, ఉపాధ్యక్షుడు పిట్ట రఘువీరు, ఎస్‌డబ్ల్యూఎఫ్ శంకర్, బోచ్చు మోహన్, మైలారం రజిత, సుమలతతో పాటు పలువురు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.




# హసన్ పర్తి జమా మసీద్ నూతన కమిటీ ఎన్నిక







ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

హసన్ పర్తి లోని జమా మసీద్ నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా సయ్యద్ అహ్మద్, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ హలీం, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఖలీల్, కోశాధికారిగా ఎం.డి ఇస్మాల్, జాయింట్ సెక్రెటరీగా మహ్మద్ వాజీద్, కార్యవర్గ సభ్యులుగా మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్ మసూద్, మహ్మద్ జుబేర్, సయ్యద్ రఫీక్, మహ్మద్ ఇమాంషా, మహ్మద్ ఫైజల్ లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు మహ్మద్ రహీం, ఖాజా జాఫర్, షరీఫ్ లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ కమిటీ కాలపరిమితి మూడేళ్లు ఉంటుందని ఎన్నికల ఇన్చార్జీ లు తెలిపారు.

# అంతర్జాతీయ హంగులతో సూర్యలంక తీరం

## క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ

బాపట్ల : ఏప్రిల్ 19 ( నేషనలిస్ట్ వాయిస్ ) :

బాపట్ల జిల్లాలో ఉన్న ప్రముఖ పర్యాటక కేంద్రమైన సూర్యలంక సముద్ర తీరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ( ఏపీటీడీసీ ) చైర్మన్ డాక్టర్.నూకసాని బాలాజీ తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ‘ స్వదేశీ దర్శన్ 2.0 ‘ పథకం కింద రూ.97.52 కోట్లతో సూర్యలంకలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆదివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సూర్యలంక తీర ప్రాంతంలోని కాటేజీలు,పర్యాటకులు సేదతీరే ప్రదేశాలు,మౌలిక వసతులను స్వయంగా పరిశీలించిన ఆయన,ఏపీటీడీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న హరిత రిసార్ట్స్ ను సందర్శించి గదుల లభ్యత,సేవల నాణ్యత,రెస్టారెంట్ ఆహార ప్రమాణాలపై ఆరా తీశారు.బీచ్ పరిసరాల్లో పరిశుభ్రత నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.పర్యాటకుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని,సముద్ర స్నానాలకు వచ్చే సందర్శకుల రక్షణ కోసం లైఫ్ గార్డులు,హెచ్చరిక బోర్డులు,నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలనీ అధికారులను ఆదేశించారు.సూర్యలంక బీచ్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని,అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.బాపట్ల జిల్లాను పర్యాటక హబ్ గా అభివృద్ధి చేసే దిశగా ఈ ప్రాజెక్టు కీలకమని,రాబోయే రోజుల్లో మరిన్ని వినోద కార్యక్రమాలు,ఆధునిక వసతులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.స్వదేశీ దర్శన్ 2.0 పనుల పురోగతిని ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీవీఎం చైతన్య,మేనేజర్లు సతీష్,నాగభూషణం,డివిజన్ కార్యాలయ సిబ్బంది,యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.




# అక్షయ తృతీయ సందర్భంగా బ్రాహ్మణులకు స్వయంపాకం --

## ఆధ్యాత్మిక భావనలతో ఘనంగా నిర్వహణ

దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి ఏప్రిల్ 19

సరోజినీదేవి, ఏప్రిల్ 19: అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రాంతంలో భక్తి, శ్రద్ధల మధ్య బ్రాహ్మణులకు స్వయంపాక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, దానం ధర్మాలకు ప్రాధాన్యత ఇచ్చారు. పురాణాల ప్రకారం అక్షయ తృతీయ మహిమాన్వితమైన రోజు. మహాదానశూరుడు కర్ణుని కథతో ఈ తిథికి ప్రత్యేకత ఏర్పడిందని పండితులు చెబుతున్నారు. “అక్షయం” అంటే ఎప్పటికీ తగ్గని, నశించని అనే అర్థం. ఈ రోజున చేసిన పుణ్యకార్యాలు ఎన్నటికీ క్షీణించవని విశ్వాసం ఉంది.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ, మనిషి తన జీవితంలో చేసిన సత్కార్యాలు తదుపరి జన్మలపై ప్రభావం చూపుతాయని వివరించారు. భగవంతుడు ప్రతి ఒక్కరికి ఈ రోజు ద్వారా మంచి పనులు చేసి పుణ్యం సంపాదించే అవకాశం ఇస్తాడని తెలిపారు.భక్తులు “హర హర శంకర, జయ జయ శంకర” నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# చేగుంటలో అంగరంగ వైభవంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

చేగుంట, ఏప్రిల్ 19 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణుల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ రెడ్డిని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గాంధీ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంగళరావు మాట్లాడుతూ.. మాజీ మంత్రి ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం శ్రీనివాస్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ.. శీనన్న సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, డైరెక్టర్లు ముజామిల్, స్టాలిన్, ఆంజనేయులు, చౌదరి శ్రీనివాస్, నాయకులు అయిత పరంజ్యోతి, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు కురుమ లక్ష్మి, సంద్రుగు శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.





# గాలి దుమారం రాళ్ల వర్షం

చేగుంట( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ ) ఏప్రిల్ 19

చేగుంట మండలం సాయంత్రం ఒక్కసారిగా గాలి దుమారం రాళ్ల వర్షం కురిసింది సాయంత్రం ఒక్క సారిగా ఆకాశం మేఘాలతో కమ్ముకొని గాలి దుమారంతో కూడిన వర్షం పడింది వర్షంతో పాటు గోలి సైజు వడగల్లు పడ్డాయి చేగుంట మండలం మక్క రాజుపేట, కన్యారం ( కరీంనగర్) తదితర గ్రామాల్లో వడగండ్ల వర్షం కురిసింది వడగండ్ల వర్షంతో వరి కోతలు పూర్తిచేసి ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది



# రాష్ట్రంలోనే ఇతర జిల్లాల కన్నా ముందుగా ముగిసిన పదవ తరగతి మూల్యాంకనం

## జిల్లా విద్యాధికారి రాముని సన్మానించిన పి ఆర్ టి యు టి ఎస్ సభ్యులు

**నేషనలిస్ట్ వాయిస్ బ్యూరో జగిత్యాల న్యూస్ (ఏప్రిల్ 15):**

జిల్లా విద్యాధికారి రాము మౌంట్ కార్మెల్ హై స్కూల్ ధరూర్ లో ఈనెల 1 నుండి 19 వరకు 19 రోజులు పదవ తరగతి మూల్యాంకనం జరిగింది తెలంగాణ రాష్ట్రంలోని 19 మూల్యాంకన కేంద్రంలు ఉండగా ముందుగా మూల్యాంకనం పూర్తిచేసిన కేంద్రం జగిత్యాల ఈ మూల్యాంకనంలో 1,35,621 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడం జరిగింది. ఈ మూల్యాంకనానికి 7 మంది అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్లు గాను 385 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్ లుగాను 65 మంది చీఫ్ ఎగ్జామినర్లుగాను 130 మంది స్పెషల్ అసిస్టెంట్లుగాను పనిచేశారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు క్యాంప్ ఆఫీసర్ కె రాము గారిని మరియు డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ చంద్రకళని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు రాష్ట్ర నాయకులు రామస్వామి సురేందర్ రాజేందర్ విజయరావు శివ కళ్యాణ్ రాజేష్ పద్మ నాగరాణి స్వాతి అర్చన పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ స్పాట్ వాల్యుయేషన్ విజయవంతం చేసినందుకు ఉపాధ్యాయు లందరికీ ధన్యవాదాలు తెలియజేశారు



# చినుకు పడితే చిత్తడే

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19**

సిరిసిల్ల పాత బస్టాండ్ నేతన్న చౌక్ వద్ద చిన్న వర్షానికి రోడ్డు పై నీళ్లు నిలుస్తున్నాయి, అక్కడి వ్యాపారస్తులు తెలిపిన వివరణ ప్రకారం మురికి కాలువలు సరిగా తీయకపోవడం వల్లే రోడ్డు మీద నీళ్లు ఆగుతున్నాయిఅంటున్నారు, మున్సిపల్ సిబ్బంది సరిగ్గా మురికి కాలువలపైన ఉన్న కప్పు తీసి మురికి కాలువలు శుభ్రంగా తీస్తే రోడ్డు మీద నీళ్లే అగ్రై అంటున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి మురికి కాలువలు జేసీబీ తో మొత్తం మురికి కాలువ పైన ఉన్న బేస్ తీసివేసి మోరీలు తీయాలని కోరుతున్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## స్థానిక సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 19**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం) మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రైతులు మరియు మహిళా సంఘాలు పాల్గొన్నారు.సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ,గ్రామ లో పంచాయతీ ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగింది.హామీని మీ అందరి సహకారంతో నెరవేర్చినందుకు నాకు సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కొనుగోలు కేంద్రాన్ని గ్రామంలోని మన మహిళా సంఘాలకు కొనుగోలు,కేంద్రం బాధ్యత వారికి అప్పజెప్పారు.ఈ కొనుగోలు కేంద్రం మన గ్రామానికి వచ్చిన సందర్భంగా రైతులు చాలా ఆనందంతో హర్షించదగ్గ విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెట్టు లలిత,వార్డు మెంబర్లు,రైతులు మహిళా సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించాలి

## - ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## - ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 19**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి,కార్మికులపై పనిభారాలు పెంచి,ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని వెంటనే ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్ల ను పరిష్కరించాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం ఖమ్మం మంచికంటి భవనంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు,కేంద్ర,రాష్ట్ర కార్మిక,ప్రజాసంఘాల నాయకులతో గుండు మాధవరావు అధ్యక్షతన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ప్రధాన వక్తగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ సంక్లిష్ట పరిస్థితుల్లో ఆర్టీసీలో సమ్మె జరుగుతుందని ఆర్టీసీ కార్మికులంతా విశాల ఐక్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం లేబర్ కోడ్ ల అమలు విషయంలో స్పష్టతనీయడం లేదని,2017 వేతన ఎరియర్స్ చెల్లింపుల్లోనూ,2021 మరియు 2025 వేతన సవరణల విషయంలోనూ ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఉందని ఆక్షేపించారు.సమ్మె డిమాండ్లను పరిష్కరించి,ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఆర్టీసీ రక్షణ,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు అండగా సిఐటియు ఎల్లవేళలా ఉంటుందన్నారు.ప్రజల్లో భాగమైన ఆర్టీసీ కార్మికులకు అండగా ఉద్యోగులు,వ్యాపారులు,విద్యార్థులు,ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు సమ్మెకు మద్దతునీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ గౌరవాధ్యక్షులు బీవీ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల విజ్ఞప్తులు,వినతి పత్రాలు ఇచ్చిన తర్వాతనే సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా నే సమ్మె లోకి నెట్టి వేయబడ్డామన్నారు.వామపక్ష కార్మిక సంఘమైన సిఐటియు సమ్మెలో ప్రత్యక్ష పోరాటం లోకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో గుండు మాధవరావు సమావేశపు నోటు ప్రవేశపెడితూ ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీస్ ఇచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం చర్చలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే



స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని,సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలు విడనాడాలని,విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీ కార్మికుల ఉద్యోగానికి వస్తున్న ప్రమాదాన్ని నివారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు.ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య లు ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావ సందేశం ప్రకటించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్,ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్. నవీన్ రెడ్డి భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు వెంకటరమణ,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు,ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీ గ్రామం లో అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభం చేసిన సర్పంచ్ గడ్డం రచన మధుకర్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19**

ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి 19 సంవత్సరాల యువకుల స్ఫూర్తిదాయ కోసం క్రికెట్ టోర్నమెంట్ ఆటలు అడిపించడం చాలా సంతోషం.... గ్రామం లోని ఉన్నటువంటి 6 టీం లుగా చేసి యువకులను ఐక్యం చేసి ఈ ఆటలు అడిపిస్తున్న మాజీద్ కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలుపుతూ,ముఖ్యమైన విషయం ఏంటంటే యువకులందరు మంచిగా చదువుకొని తల్లి తండ్రుల ఆశలు నెరవేర్చలి, డ్రగ్స్ కి చాలా దూరంగా ఉండాలి, ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు కొండ భరత్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్యామ్, సంకరి శ్రీనివాస్, శ్రీపతి రవి, దుబాషి రమేష్, తాటిపాముల ప్రవీణ్ తో పాటు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లయ్య నగర్ కాలనీ అధ్యక్షులుగా కాసారం చశీద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక

## రెండోసారి అధ్యక్షులుగా నన్ను ఎన్నుకున్నందుకు కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపిన కాసారం చంద్రశేఖర్

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఏప్రిల్ 19**

బోడుప్పల్ మల్లయ్య నగర్ లో గత రెండు సంవత్సరాల క్రితం హోరహోరి పోటీలో అధ్యక్షులుగా అత్యధిక మెజార్టీతో కాలనీ వాసులు ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల నుండి మల్లయ్య నగర్ కాలనీ అభివృద్ధి కోసం తన కమిటీ సభ్యుల సహాయ సహకారంతో మున్సిపల్ అధికారులతో, మాజీ కార్పొరేటర్ తో,ఇంచార్జ్ నాయకులతో అహర్నిశలు కృషి చేసి రా చెరువు నాలా పనులు, సీసీ కెమెరాల ఏర్పాటు, ముక్యంగా కమ్యూనిటీ హాల్ కూడా సాధించి,డ్రైనేజ్, వీధి దీపాలు, మంచినీటి సరఫరా వంటి మౌలిక వసతుల విషయంలో ఎప్పటికప్పుడు కాలనీ వాసుల సూచనలు తీసుకుని కమిటీ సభ్యుల ద్వారా కృషి చేయడమే కాక, కాలనీ సభ్యుల సహకారం తో యావత్ బోడుప్పల్ లోనే స్వంత నిధులు సమకూర్చు కొని పిల్లలు, మహిళలు, పెద్దల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని స్వతహగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకున్న ఘనత మల్లయ్య నగర్ కాలనీ కమిటీకి, కాలనీ కుటుంబ సభ్యులకు దక్కిందని తెలియజేశారు.ఈసారి కాలనీ ఎన్నికల కోసం ఒక ఎన్నికల కమిటీ వేసి ప్రణాళిక పద్ధతి లో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి కాలనీ ప్రజలకు 2 నెలల ముందు నుంచే తెలియచేస్తూ వచ్చారు. ఈ సందర్భంలో అధ్యక్ష పదవికి ఎవరు పోటీకి రాకపోవడంతో మళ్ళీ కాసారం చశీద్ర శేఖర్ నే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మరోసారి ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కాసారం చంద్రశేఖర్ మాట్లాడుతూ, కాలనీవాసులు తనపై ఉంచిన నమ్మకానికి, తనపై చూపించే ఆదరాభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇక ముందు ముందు కూడా అందరి సహకారం ఇలాగే అందివ్వాలని కోరుకుంటూ, ప్రభుత్వ అధికారులకు మరియు కాలనీవాసులకు మధ్య వారసిగా ఉంటూ కాలనీ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తానని తెలియజేశారు.




# 'తెలంగాణ సత్తెమ్మ ' ఇక లేదు..!

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19**

అనారోగ్యం తో కరీంనగర్ దవాఖానా లో చికిత్స పొందుతూ మృతి.కే సి ఆర్ వీరాభిమాని...కే టి ఆర్ అంటే ఎనలేని ప్రేమ, అభిమానం..తెలంగాణ ఉద్యమం లో చురుగ్గా పాల్గొన్న సత్తెమ్మ..2009 నుంచి కే టి ఆర్ వెంటే నడిచిన సత్తెమ్మ.. కే టి ఆర్ ప్రతి సభకు వచ్చే సత్తెమ్మ.. తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ కు చెందిన సత్తెమ్మ మాధ్యమనేరులో ముపుకు గురైన చీర్లవంచ..రగుడు లో డబుల్ బెడ్ రూం ఇచ్చి అండగా నిలిచిన కే టి ఆర్ సత్తెమ్మ కొడుకు మృతి తో మనోవేదన తో సత్తెమ్మ అనారోగ్యం తో మృతి..వేములవాడ మండలం అగ్రహారం శివారులో ఆర్ అండ్ ఆర్ కాలనీ లో అంత్యక్రియలు జరిగాయి.



# పసునూరి నవీన్ ను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**జనగామ జిల్లా, ఏప్రిల్19(నేషనలిస్ట్ వాయిస్ ):**

పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ తండ్రి సత్యనారాయణ శనివారం రాత్రి ఆకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారు మన ముందు భౌతికంగా లేకపోవడం బాధాకరమని అన్నారు. అనంతరం పాడే మోసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వారి వెంట, బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు పళ్ళ సుందర్ రామ్ రెడ్డి, బబ్బురి శ్రీకాంత్ గౌడ్, కారు పోతుల బిక్షపతి, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, సర్పంచ్ లు, కమ్మగాని విజయ నాగన్న గౌడ్, బానోత్ మహేందర్ నాయక్, పసులాది యాకస్వామి, పోశాల వెంకన్న గౌడ్, ఉప సర్పంచ్ కాదేపాక కిరణ్, మండల నాయకులు బీరెల్లి రవి వర్మ, కడుదుల కరుణాకర్ రెడ్డి, గాదేపాక శ్రీనివాస్, తదితరులున్నారు.




# విజనరీ లీడర్ చంద్రబాబు కి జన్మదిన శుభాకాంక్షలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 19**

.తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన దార్శనికుడు ఐటీ రంగంలో బాటలు వేసిన తొలి టెక్నో క్రాట్ సీఎం .నాడు ఐటీ..నేడు ఏఐ తో దేశ ప్రతిష్ట పెంచిన చంద్రబాబు.నాడు యునైటెడ్ ఫ్రంట్ తరువాత వాజ్ పేయి హయంలో చక్రం తిప్పిన తెలుగుతేజం.నేడు మోదీ సర్కారులో కీలక భాగస్వామిగా నిలిచిన చంద్రబాబు.అమరావతి రూపశిల్పి చంద్రబాబు చంద్రబాబు.దేశ రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన అరుదైన నాయకుడు.విజనరీ లీడర్ గా ఐటీ రంగంలో బాటలు వేసి సైబరాబాద్ సృష్టికర్త గా తెలుగు ఖ్యాతి విశ్వవ్యాప్తం చేసిన మార్గదర్శి.ఎన్టీఆర్ బాటలో ఆదర్శ పాలనకు బాటలు వేసిన ప్రజా నాయకుడు.1995 నుంచి 2003 మధ్య పాలనలో ప్రతి గ్రామానికి రహదారి. తాగునీటి వసతి. పాఠశాలల ఏర్పాటు జన్మభూమి లో డొంక రోడ్లు నిర్మాణం.ప్రతి గ్రామంలో కార్యదర్శులను నియమించి ప్రజల వద్దకు పాలనప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించేలా డ్వాక్రా సంఘాలు ఏర్పాటుప్రతి మహిళ కట్టెల పొయ్యి ఇబ్బందులు లేకుండా దీపం పథకం.ప్రతి గ్రామానికి రహదారి విద్య వైద్యం తాగునీరు మార్కెటింగ్ రిటైల్ రంగంలో సేవలు ఉండేలా సుపరిపాలనకు బాటలు వేసిన విజనరీ లీడర్ .రైతులకు సాగునీరు కష్టాలు లేకుండా తాగునీటి ఇబ్బందులు లేకుండా నీటి సంరక్షణకు చెక్ డ్యాం లు నీటి ఇంకుడు గుంతలు ఏర్పాటుతో నీటి సంరక్షణకు బాటలు వేసిన అపర భగీరథుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల వద్దకు పాలన అందించి..ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్..రెవెన్యూ డివిజన్ లో ఇంజనీరింగ్ కాలేజ్ లు ఏర్పాటు.డిగ్రీ పీజీ కాలేజ్ లు ఏర్పాటు.పైరవీలు లేకుండా డీ.ఎస్సీ ఏర్పాటు చేసి పారదర్శక పాలన.విద్యార్థులు నిరుద్యోగులు.ఉద్యోగులు మహిళల జీవితాల్లో మార్పు తెచ్చిన.దార్శనికుడు.చంద్రబాబు ఐటీ రంగంలో బాటలు వేయబట్టే అమెరికా లో మన తెలుగు వారు లక్షల మంది సాఫ్ట్వేర్. ఉద్యోగులు. ఉన్నారు.హైదరాబాద్ లో జీనోమ్ వ్యాలీ స్థాపనకు చంద్రబాబు విజన్ వల్లే కరోనా వ్యాక్సిన్ కోట్లాది మంది ప్రాణాలు నిలబెట్టింది.పదవులు శాశ్వతం కాదు చేసిన పనులే చరిత్రలో నిలుస్తాయి అనడానికి నిదర్శనం హైటెక్ సిటీ

**జీనోమ్ వ్యాలీ**

.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి గా అమరావతి రాజధాని రూపశిల్పి గా చరిత్రలో నిలిచి.సైకో జగన్ అరాచక పాలనలో దారి తప్పిన ఆంధ్ర ప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ నాయకత్వంలో అమరావతి కి ప్రాణం పోసి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం శరవేగం చేసి..దేశంలోనే తొలి క్వాంటం సెంటర్ కు శ్రీకారం చుట్టి అభివృద్ధి సంక్షేమం లో దేశానికే.ఆదర్శంగా.నీతివంతమైన ఆదర్శ రాజకీయాలతో



ఉమ్మడి రాష్ట్రంలో రెండు పర్యాయాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రెండో సారి ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు తో...భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాల తో ప్రజా సేవలో ఉండాలని కోరుతున్నాను. మందడపు సుధాకర్ తెలుగుదేశం నాయకులు ఖమ్మం జిల్లా

# విద్యార్థులను( పిల్లలను) ప్రభుత్వ పాఠశాలలకు పంపండి

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

డిఇఓ చంద్రకళ, మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు ఆదేశాల మేరకు బడి పిలుస్తుంది, బడిబాట కార్యక్రమంలో భాగంగా కనుమూరు గ్రామంలోని అత్తు నూరి చెన్నారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసిరెడ్డి నాగలక్ష్మి , సిఆర్ పి వెంకట్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు కలిసి గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం, విద్యార్థులు కలిసి గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు వద్దకు వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు విద్య కొనాలని, శిక్షణ లేని, విద్యార్థులకు సమగ్ర విద్య నేర్పలేని అధ్యాపకులు ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య, శిక్షణ , విద్యార్థులకు విద్య నేర్పగలిగిన అర్హత, అనుభవంకలిగిన అధ్యాపకులు ఉంటారని, పుస్తకాలు, పోషకాహారం, కావలసిన సౌకర్యాలు లభిస్తాయని, అర్హులైన విద్యార్థులకు అమ్మ ఒడి ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని అందువలన తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. అధ్యాపక బృందం, విద్యార్థులు గ్రామంలో బడి పిలుస్తోంది, బడి పిలుపు వికసిత ఆంధ్ర కు మలుపు, ప్రైవేటు పాఠశాల లు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని నినదీస్తూ ఫ్లెక్సీలు, ప్లే కార్డ్స్ పట్టుకొని బడిబాట కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు.




# లిటిల్ జీనియస్ హైస్కూలు లో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

పట్టణంలోని లిటిల్ జీనియస్ పాఠశాల పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం కోరుట్ల లోని గ్రాదీ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్ అధ్యక్షతలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల మండల విద్యాధికారి శ్రీ గంగుల నరేశం ప్రత్యేక ఆహ్వానితులుగా మాస్ట్రో కాలేజ్ కరస్పాండెంట్ ఆకుల రాజేశ్ , పి.ఆర్. బి.ఎమ్ కాలేజ్ కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. గంగుల నరేశం మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యను అందిస్తున్న లిటిల్ జీనియస్ ను అభినందించారు. విద్యార్థులను ఉన్నతంగా వుండాలని విలువలను పెంచుకుంటూ ఉత్తమంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. సందేశాత్మక , ఆలోచనాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలతో ఆద్యంతం అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హైస్కూల్ ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ , పాఠశాల డైరెక్టర్ కొత్త రాజు , ఛీఫ్ అడ్వైజర్ కటుకం శంకర్ , ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద , ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి , ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్స్ లావణ్య , జ్యోతి ,ఉపాధ్యాయులు బాడె సుధాకర్ , ప్రమీల , జీవిత , నరేష్ , మహేష్ , జగన్ , రాజేష్, సోహేల్ , గౌతమ్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కల్లూరు పీఎం మోడల్ స్కూల్‌లో ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్షలు

**నేషనలిస్ట్ వాయిస్ బ్యూరో కోరుట్ల రూరల్ న్యూస్(ఏప్రిల్ 19):**

కోరుట్ల మండలంలోని కల్లూరు పీఎం తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం మరియు మధ్యాహ్నం రెండు సెషన్లలో జరిగిన ఈ పరీక్షలకు విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారని ప్రిన్సిపాల్ భీమనతి మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు సెషన్ల వారీగా హాజరు వివరాలుఉదయం 10:00 నుండి 12:00 వరకుఈ సెషన్‌లో 6వ తరగతి ప్రవేశం కోసం పరీక్ష నిర్వహించబడింది.మొత్తం కేటాయించిన విద్యార్థులు 276 కాగా హాజరైన వారు 263 గైర్హాజరైన 13 హాజరు శాతం 95.29%మధ్యాహ్నం సెషన్ 2:00 నుండి 4:00 వరకు ఈ సెషన్‌లో 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న ఖాళీ సీట్ల కోసం పరీక్ష నిర్వహించబడింది. తరగతి వారిగా కేటాయించిన విద్యార్థులు 7వ తరగతి కి దరఖాస్తు పెట్టుకున్నవారు 67 హాజరైన వారు 63 గైర్హాజరైన వారు 04హాజరు శాతం 94.03 8వ తరగతి దరఖాస్తు పెట్టుకున్నవారు 73 హాజరైన వారు 67 గైర్హాజరైన వారు06 హాజరు శాతం91.78 9వ తరగతి దరఖాస్తు పెట్టుకున్నవారు 45 హాజరైన వారు 43 గైర్హాజరైన 02 హాజరు శాతం 95.56 10వ తరగతి దరఖాస్తు పెట్టుకున్నవారు 10 హాజరైన వారు 10 హాజరు శాతం 100 మొత్తం 195 కి గాను 183 హాజరైనారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్షలు అత్యంత పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించ బడ్డాయని, పరీక్షల నిర్వహణలో సహకరించిన ఇన్విజిలేటర్లకు మరియు సిబ్బందికి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.




# దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 19**

ఆదివారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు మదర్ తెరెస్సా కాలనీ కి చెందిన మల్లెల కమలమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళ్ళు అర్పించి వారి పవిత్ర ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గుర్రం రాకేష్ రెడ్డి, మల్లేష్, భద్రా చారీ తదితరులు పల్గిన్నారు



# తనికెళ్ళ గ్రామ పంచాయతీ కి వాటర్ కూలర్ వితరణగా అందించిన గోపాలరావు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 19**

గ్రామపంచాయతీ కార్యాలయానికి బ్లూ స్టార్ కూల్ వాటర్ ఫ్రిజ్ను బౌకరణ ఈరోజు తనికెళ్ళ గ్రామపంచాయతీ కార్యాలయంలో దాత గోపాల్ రావు. ఇచ్చిన కూల్ ప్రిజను తనికెళ్ల గ్రామం పంచాయతీ సర్పంచ్ గడల న కళావతి. గ్రామ కార్యదర్శి రవి సర్పంచ్ వైస్ చల్లా నరసింహారావు వార్డు సభ్యులు యాస జ్యోతి లేడిపోయిన సైదులు బెదవాడ వీరభద్రం షేక్ రంజాన్ కొంజర్ల మండల సిపిఐ కార్యదర్శ గడల భాస్కరరావు తనికెళ్ళ సిపిఐ కార్యదర్శి ఎస్ఐ వెంకటేశ్వరావు కొత్తపెల్లి నాగార్జున పంచాయతీ పంచాయతీ మల్టీ వర్కర్స్ పంతులు గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు ఈ కార్యక్రమాన్ని గురించి గడల భాస్కర సార్ మాట్లాడుతూ మన ప్రతి ఆఫీసులో ప్రజల కోసం ఇలాంటి ఎండాకాలం దృష్ట్యా ఇలాంటి చల్లని వాటర్ ఇచ్చే సదుపాయాలు కలిపి చెట్లు అయితే మంచిదని చెప్పడం జరిగింది దాత నమాట్లాడుతూ దాత గోపాల సార్ మాట్లాడుతూ మంచి ఆలోచించిన కార్యదర్శి రవి కి మన పంచేది ఆఫీస్ కి ప్రతిరోజు 100 మంది దాకా ప్రజల వస్తూ పోతుంటారు కాబట్టి వారికి ఇది కల్పించడం వలన మాకు మంచి పేరు మన ఆఫీస్కి మంచి పేరు వస్తుందని చెప్పడం జరిగింది గ్రామ సర్పంచ్ కళావతి గోపాలరావు సార్ కి అభినందనలు తెలపడం జరిగింది






# అభివృద్ధి పేరు తో పేదల భూములు గుంజుకోవద్దు

## - సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనీల్

**నేషనలిస్ట్ వాయిస్ అడ్డగూడూర్ మండలం ఏప్రిల్ 19**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం డి. రే పాక గ్రామం లో సర్వే నెంబర్ 165 లో అభివృద్ధి పేరుతో 80 ఎకరాలు పట్టా భూమిని తీసుకోవడం అన్యాయం ఏండ్ల నుంచి ఈ భూమిలో 50 ఎకరాల్లో గంగాదేవి గుడి,మరో 50 ఎకరాల్లో నల్లగుట్ట భూమిఈ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అడ్డగుడూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి 165 సర్వే నెంబర్ భూమిని పర్యలించిన జరిగింది సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ తెలంగాణ రాష్ట్రం లో ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పేద మధ్యతరగతి ప్రజలను ఆసరాగా తీసుకుని వందల ఎకరాల భూములను బలవంతంగా లాక్కోవడం అన్యాయం అన్ని అన్నారు రైతులు ఎన్నో ఏండ్లుగా పంట పొలాన్ని చేసుకుంటూ ప్రభుత్వ పట్టతో నీళ్ల కోసం భావి తీసుకొని పంట ను పండించుకుంటున్నారు అలాంటి 80 ఎకరాలు భూమిని కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ డి ఓ యం ఆర్ ఓ సహకారంతో భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అన్ని అన్నారు. రెక్కడితే కానీ డొక్కాడని కుటుంబాలు కేవలం అదే భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటున్నారు అలాంటి భూమిని అధికారులు గుంజుకోవడం సరియైన పద్ధతి కాదని అన్నారు అధికారులు పునరాలోచన చేసి రైతులు సాగుచేసుకుంటున్న సాగు భూమిని రైతులకు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు గా డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో కమ్యూనిస్టు పార్టీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కర్నాల యాదగిరి, మర్లేని సోమయ్య, అచ్చయ్య, సోమయ్య,నర్సింహా, లక్ష్మయ్య, మరిలేని ఆనందం,తదితరులు పాల్గొన్నారు.




# సుదర్శన నరసింహ కళ్యాణం లో పాల్గొన్న

## - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 19**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఆదివారం, మున్నూరు కాపు సత్రం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం నిర్వహించారు.108 మంది దంపతులతో సుదర్శన నరసింహ హోమం జరిగింది. అనంతరం ఒక వెయ్యి ఎనిమిది మంది దంపతులతో లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించారు.ఈ కళ్యాణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించి,మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప వేదికలని అన్నారు.ముఖ్యంగా మున్నూరు కాపు సత్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో,భారీ స్థాయిలో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.108 మంది దంపతులతో హోమం,1008 మంది దంపతులతో కళ్యాణం నిర్వహించడం విశేషమని కొనియాడారు.ప్రజలందరికీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు లభించాలని,ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు భారీగా పాల్గొన్నారు.



# ఖమ్మం గుమ్మంలో అధునాతన వైద్య సేవలు

## అందరికీ అందుబాటులో ఖమ్మం కేజీహెచ్ ఆసుపత్రి సేవలు

ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్, తుంబురు దయాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు

భారీ సంఖ్యలో పాల్గొన్న వైద్యులు, పలు రాజకీయ పార్టీల నేతలు నగర ప్రముఖులు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 19.**

ఖమ్మం గుమ్మంలో అధునాతన వైద్యశాల ఆదివారం ప్రారంభమైంది. జీవనశైలి మార్పుల వల్ల వస్తున్న అనేక రకాల గ్యాస్ట్రిక్ సమస్యలకు ప్రజల్లో చైతన్యం అవగాహన కల్పించడంతోపాటు అధునాతన వైద్య సేవలు కూడా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని, దాన్లో భాగంగా ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం నాడు ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ కార్యదర్శి తుంబూరు దయాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో హైదరాబాద్ స్థాయి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించడం చాలా సాహసోపేతం అన్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ), మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ విష్ణు ప్రియ, డైరెక్టర్ అడ్మిన్ అరుణ గోగిరెడ్డి, డైరెక్టర్ మార్కెటింగ్ స్వాతి రెడ్డి పరుపాటి లను పలువురు వైద్య ప్రముఖులు, రాజకీయ వ్యాపార వాణిజ్య ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తమ వంతు ఆధునిక వైద్యశాలను ఖమ్మం నగరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన కేజీహెచ్ వైద్య బృందాన్ని అభినందించారు. ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ గ్యాస్ట్రోఎంటరాలజిస్టుల అవసరం ఖమ్మం నగరానికి మరింతగా ఉందని అన్నారు. కేజీహెచ్ ప్రారంభంతో కొంతవరకు ఈ లోటు భర్తీ అయ్యే అవకాశం ఉందన్నారు. మరో ముఖ్య అతిథి తుంబురు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అనేకమంది గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతూ సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ కు సమీపంలో గత 50 ఏళ్లుగా అనేకమంది వైద్యులు సేవలందించిన భవనంలో నూతనంగా కేజీహెచ్ ఆసుపత్రిని ప్రారంభించడం వల్ల మరింతమంది ప్రజలకు గ్యాస్ట్రిక్ వైద్యం సమీపంలోకి వచ్చినట్లు అయిందన్నారు. అభినందనల వెల్లువ.. కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవ సందర్భంగా ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జివి) డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, డాక్టర్ విష్ణుప్రియ లను పలువురు రాజకీయ వ్యాపార వాణిజ్య వైద్య సామాజిక ప్రముఖులు కలిసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, నగరంలోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ శ్రీరామ్ హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు మందడపు సుజాత రెడ్డి, కార్యదర్శి నున్న రాధాకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సంతోష్, ఈసీ సభ్యులు కోట వెంకటరెడ్డి, స్నేహ డయాగ్నస్టిక్స్ అధినేత గొట్టిముక్కల నర్సిరెడ్డి, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొండపల్లి శేషు ప్రసాద్, ప్రముఖ ఉపాధ్యాయ సంఘం నాయకులు గుడిద శ్రీనివాసరావు, నగరంలోని ప్రముఖ వ్యాపార సంస్థ తెలంగాణ ఏజెన్సీస్ మేనేజింగ్ పార్ట్నర్ మోటమర్రి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నగర నాయకులు గౌని హనుమంతరావులు పాల్గొన్నారు.ప్రముఖ వైద్యుల అభినందనల వెల్లువ.. కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా నగరంలోని పలువురు వైద్య ప్రముఖులు కేజీహెచ్ బృందాన్ని అభినందించారు. ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ గుర్నాధరావు, ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ప్రముఖ ఆర్తో సర్జన్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, పలమనాలజిస్ట్ డాక్టర్ గోపగాని సురేందర్, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ పెద్దిరెడ్డి సుదీంధర్ రెడ్డి, పీడియాట్రిషన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రముఖ శాస్త్ర చికిత్స







నిపుణులు డాక్టర్ ఎస్ పాపారావులతో పాటు ఇంకా పలువురు వైద్య ప్రముఖులు కేజీహెచ్ బృందాన్ని అభినందించారు. పలువురు రాజకీయ ప్రముఖుల అభినందనలు.. కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర కార్పొరేషన్ అధ్యక్షులు దీపక్ చౌదరి, కార్యదర్శి వడ్డెబోయిన శ్రీనివాసరావులతో పాటు సేవా భారతి నుంచి నారాయణరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు గెల్లా సత్యనారాయణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నుంచి అశోక్, జర్నలిస్టు సంఘాల నుంచి నాయకులు ఆకుతోట ఆదినారాయణ, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ఇంకా పలు రంగాల ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# తుమ్మల యుగంధర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన గోడవర్తి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 19**

ఆదివారం కాంగ్రెస్ పార్టీ నూతనంగా ప్రకటించిన కమిటీలో ఖమ్మం నగర సెక్రటరీగా నియామకమైన గొడవర్తి శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ని కలవడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుళ్లూరి గిరి,హరి,రమణ ,సోమా సత్యనారాయణ, బొక్షం రామారావు అరుణ్ రాజ్, విజయ్, వై నరేష్,50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమారెడ్డి నరేష్, తదితరులు పాల్గొన్నారు



# తుమ్మల నాగేశ్వరరావు సహకారం తో యండపల్లి రమాదేవి సత్యం చేతుల మీదుగా సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 19**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మలనాగేశ్వరావు సహకారంతో రేగులచెలక గ్రామానికి చెందిన . పెరుమాళ్ల రాజేశ్వరి. హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం 40,000 రూ సీఎం ఆర్ ఎఫ్ చెక్కుని రేగులచెలక సర్పంచ్ యండపల్లి రమాదేవి సత్యం ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి రమాదేవి సత్యం కి ధన్యవాదాలు తెలియజేసినారు



# చలివేంద్రం ప్రారంభం ఆహ్వానం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 19**

ఖమ్మం 53వ డివిజన్లో ఎన్ ఎస్టీ రోడ్డు ద్వారకా నగర్ రోడ్ నెంబర్ 3 లో సోమవారం సాయంత్రం ఐదు గంటలకు మా డి వి ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం కలదు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ్ రావు, జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గల్లా సత్యనారాయణ. గోంగూర వెంకటేశ్వర్లు. రుద్ర ప్రదీప్. ఇవి రమేష్ , ఖమ్మం జిల్లా రాష్ట్ర నాయకులు, గెంటెల విద్యాసాగర్‌లి, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఖమ్మం బిజెపి ఏకైక కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, మరియు జిల్లా పదాధికారులు, ఖమ్మం అసెంబ్లీ బిజెపి నాయకులు, మండల అధ్యక్షులు, మండల పదాధికారులు, రానున్నారు కావున ఈ కార్యక్రమంలో మీరు కూడా తప్పక పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుతూ... ధనియాకుల వెంకటనారాయణ (ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు)

# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

## మణుగూరు బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గురు క్రిష్ణ పిలుపు

**(నేషనలిస్ట్ వాయిస్ ) ఏప్రిల్ 19, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అది ప్రాణ రక్షణకు అత్యంత ముఖ్యమని మణుగూరు బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గురు స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆయన వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నాయని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఎస్‌కేటి గ్రూప్స్ అధినేత పిచ్చేశ్వర రావు పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.





# జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏలూరి చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 19**

ఖమ్మం స్థానిక జూబ్లీ క్లబ్ దగ్గర జూబ్లీ ఆఫీసర్ క్లబ్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఆదివారం నాడు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఏలూరు శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జూబ్లీ ఆఫీసర్ క్లబ్ ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో తీసుకువచ్చి పేద ప్రజలకు ఖమ్మం నగర ప్రజలకు ఇలాంటి సహాయం చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో జూబ్లీ క్లబ్ సెక్రటరీ మోత్కూరు నాగేశ్వరరావు జాయింట్ సెక్రెటరీ గంగిశెట్టి వెంకటేశ్వర్లు ఈసీ మెంబర్స్ వేములపల్లి శ్రీకాంత్ కోట్ల ప్రభాకర్ ఏపూరి రామచంద్రరావు మరియు జూబ్లీ క్లబ్ ఆఫీసర్స్ సిబ్బంది మరియు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు







# అబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కాంపల్లి శ్రీనివాస్

## - రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధికి బాధ్యతలు అప్పగింత

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 19**

**(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**



తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాతం ఆదేశాల మేరకు గోదావరిఖని ఎల్.బి నగర్‌కు చెందిన కాంపల్లి శ్రీనివాస్‌ను రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధికి అబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నియమించారు. గత 10 సంవత్సరాలుగా దళిత ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ సామాజిక సేవలో ముందుండి పనిచేస్తున్నందుకు ఆయనను ఈ పదవికి ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్ కుక్క చంద్రమౌళి చేతుల మీదుగా నియామక పత్రాన్ని శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాతం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి మరియు రాష్ట్ర నాయకత్వానికి, అలాగే పెద్దపల్లి జిల్లా దళిత నాయకులకు జై భీమ్ అంటూ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ దళితుల హక్కుల సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సతి సమేతంగా శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని నిలువెత్తు బంగారము మొక్కుబడి చెల్లించుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

(నేషనలిస్ట్ వాయిస్ ) ఏప్రిల్ 19, పినపాక ప్రతినిధి.

మేడారం, ములుగు జిల్లా  జిల్లా లోని ప్రసిద్ధి చెందిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సతి సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు తులాభారం ద్వారా నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కుబడిని చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీర్వాదాలు పొందారు. రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## ఖమ్మం ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మేయర్ నీరజ

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్  ఏప్రిల్ 19

ఖమ్మం నగరం పి జి కాలేజీ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిభీషన్ ను నగర మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగందర్ , తుంబురు దయాకర్ రెడ్డి ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవిలో సాయంత్రం వేళ అటవిడుపుగా అన్ని వయస్సుల వారిని ఈ ఎగ్జిభీషన్ ఆకట్టుకుంటుదని చెప్పారు. ఈ సారి జలపాతం ఎగ్జిభీషన్ ప్రత్యేక ఆకర్షణ గా పురజనుల ఆదరణ చూర గోంటు శీ దన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. వీటితో పాటు ఎన్నో ప్రత్యేక ఆకరక్షణ లు ఉన్నాయన్నారు. అనంతరం నిర్వాహకులు అమర్లపూడి బాల శౌరి,తుమ్మా అప్పిరెడ్డి,ఉమా మహేశ్వర్ రాజు,  గడ్డం అచ్చయ్య, వాసు,మాట్లాడుతూ ఈ ఎగ్జిభీషన్ దాదాపు 60రోజులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీ పక్ చౌదరి, కార్పొరేటర్ రావూరి సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.





## పెబ్బేర్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ గౌడ్

- న్యాయం, నిష్పక్షపాతంగా సేవలందిస్తానని ఎస్సై హామీ
- ప్రజల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

పెబ్బేరు ఏప్రిల్ 19 నేషనలిస్ట్ వాయిస్



ఆదివారం రోజు పెబ్బేర్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా శ్రీ వెంకటేష్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించారు.నూతన ఎస్సై వెంకటేష్ గౌడ్ గతంలో నాగర్ కర్నూల్ జిల్లా లింగాల పోలీస్ స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై పెబ్బేర్ పోలీస్ స్టేషన్ కి వచ్చారు ఇప్పటివరకు పెబ్బేర్ పోలీస్టేషన్ ఎస్సై, యుగంధర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.  ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పోలీసుశాఖ ప్రజల రక్షణ కోసం పనిచేసే సేవా సంస్థ అని, ప్రతి ఒక్కరి సమస్యలను త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని పెబ్బేర్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తూ, నేరాల నియంత్రణలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా అమలు చేస్తానని. ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతూ, ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా అందరికీ అందుబాటులో ఉండేలా పనిచేస్తానని, ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహకరించాలని ఎస్సై వెంకటేష్ గౌడ్ గారు కోరారు.

# పీసా అమలు ఎక్కడ

- గ్రామసభలు కాగితం మీదే, హక్కులు గాలిలోనే...
- అవగాహన లేకుండా నిధులు వృథాడ
- అధికారుల నిర్లక్ష్యం, నాయకుల రాజకీయాల మధ్య షెడ్యూల్ ప్రాంతాల భవిష్యత్ ప్రశ్నార్థకం!
- మూడు దశాబ్దాలు అవుతున్న హక్కుల పై అవగాహన  లేని ఆదివాసులు...
- అందినకాడికి దోచుకుంటున్న అక్రమార్కులు, అధికారులు వంత పాడుతుకున్న సొసైటీలు...
- పెసా గ్రామసభల పై అవగాహన చెయ్యాల్సిన పెసా మోబిలైజర్స్, సంతకాలకే పరిమితం...
- గ్రామసభల కోసం ప్రశ్నించిన వారి పై ఎదురుతిరుగుతున్న పంచాయతి కార్యదర్శులు, ఉన్నతాధికారులు...

(నేషనలిస్ట్ వాయిస్ ) ఏప్రిల్ 19, పినపాక ప్రతినిధి.

షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల స్వయం పాలనకు బలమై ఉండాల్సిన పీసా (రాజుూూా) చట్టం అమలు కేవలం పేరుకే మిగిలిపోయిందని, చట్టం అమలై దాదాపు మూడు దశాబ్దాలు కావస్తున్నా అమలులో వెనుకబడి పొయింది అని, , ఆదివాసీ స్వయంపాలన కేంద్రంగా ఉండాల్సిన గ్రామసలు,  వాస్తవంలో మాత్రం గ్రామస్థాయిలో సరైన అవగాహన లేకపోవడంతో బలహీనమైందని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివాసీ ప్రజల్లో తమ హక్కులపై సరైన అవగాహన లేకపోవడం పరిస్థితి తీవ్రతనూ అర్థం చేసుకున్న కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, ప్రతి గ్రామపంచాయతికి గ్రామసభలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా పీసా మొబిలైజర్స్ కూ ,  గ్రామసభ నిర్వహణ కోసం నిధులు విడుదల చేస్తుంది. ఈ క్రమంలో నూతన తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం ప్రకారం , గతంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ప్రకటించిన పెసా గ్రామాల వారిగా పెసా ఉపాధక్ష్యులు, కార్యదర్శి ఎన్నిక కోసం ప్రాజెక్ట్ అధికారి గారి ఆదేశాలతో, డిప్యూటీ తహసిల్దార్ హోదాకి తక్కువ కానీ అధికారులని గ్రామసభలకూ కేటాయించి, పెసా ద్వారా సంక్రమించిన హక్కులు, అధికారాలను తెలియజేయటంలో జిల్లా కో ఆర్డినేటర్ , మండల , జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పని చేసినారు. గ్రామసభ కమిటీల ఎన్నిక అనంతరం, వారికీ అందుబాటులో వుంటూ, గ్రామసభలపై అవగాహన కల్పించాల్సిన పీసా మొబిలైజర్స్ సేవలు మాత్రం పూర్తిగా శూన్యంగా మారాయి, గ్రామాల్లో ప్రజలకు చట్టం గురించి తెలియజేయాల్సిన వారు తమ బాధ్యతను నిర్వర్తించకపోవడంతో పాటు, అమలు కోసం గతంలో రాష్ట్ర స్థాయిలో, జిల్లాలో ఇచ్చిన శిక్షణలు కూడా వృధాగా మారాయి,  పీసా గ్రామసభల అసలు ఉద్దేశ్యం ప్రజలకు చేరడం లేదు. ఫలితంగా గ్రామసభలు కేవలం కాగితాలపై నిర్వహించబడుతున్న కార్యక్రమాలుగా మిగిలిపోతున్నాయి. ఇది ఇలా వుంటే, చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న పంచాయతి కార్యదర్శులు, మండల, జిల్లా స్థాయి అధికారులు కూడా స్వతహాగా పెసా అమలు కోసం ఎటువంటి చర్యలు కూడా తీసుకోవడం లేదు.  ముఖ్యంగా పెసా చట్టం ద్వారా 100% వంద శాతం రిజర్వేషన్ తో సర్పంచ్, 50% శాతం వార్డ్ మెంబర్, ఎమ్పిటిసి స్థానాల కోసం పదవుల కోసం ఆరాటపడుతున్న ఆదివాసులు, వారికీ వెనక వుండి జనరల్ స్థానాలలో పోటి చేస్తున్న గిరిజనేతరులు , పెసా చట్టంలో గల లొసుగులు అడ్డం పెట్టుకొని, గిరిజనుల మధ్య గొడవలు సైతం పెడుతున్నారు. రాజకీయ పదవుల కోసం నాయకుల మధ్య జరుగుతున్న



పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ, పీసా అమలు విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు, ఎలాంటి చురుకుదనం కనిపించడం లేదు. పీసా గ్రామసభలు నిర్వహించాల్సిన చోట, సాధారణ గ్రామసభలు నిర్వహించడం ద్వారా చట్టపరమైన విధానాలు పక్కన పెట్టబడుతున్నాయి. ఇలా చేయడం  పీసా చట్టం యొక్క అసలు ఆత్మను పూర్తిగా దెబ్బతీస్తోంది. కొన్ని సందర్భాల్లో ఇసుక, మద్యం దుకాణాల అనుమతుల కోసం మాత్రమే మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతోంది. ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, ప్రభుత్వ పనులు పూర్తిచేసుకునేందుకు మాత్రమే ఈ సమావేశాలు వేదికలుగా మారుతున్నాయి. కొన్ని చోట్ల పెసా చట్టం కోసం అవగాహన ఉన్న యువత, మహిళలు గ్రామసభల గురించి ప్రశ్నిస్తున్న సమయంలో,  వారిపై పంచాయతి కార్యదర్శులు, ఉన్నతాధికారులు ఎదురు తిరుగుతున్నారని, అవహేలనగా మాట్లాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.  మరో వైపు కొంతమంది అవగాహన ఉన్న ఆదివాసీ నాయకులు, కొందరు విలేకరులు చట్టం పేరు చెప్పి, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. అందులో అధికారులకి కూడా వాటా వుందని బహిరంగంగా వినిపిస్తుంది. అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, చదువుకున్న పట్టభద్రులు సైతం పీసా, అటవీ హక్కుల చట్టం, భూ బదలాయింపు నిషేధిత చట్టం  వంటి కీలక చట్టాలపై సరైన అవగాహన లేకపోవడం, విద్య ఉన్నప్పటికీ చట్టాలపై అవగాహన లేకపోవడం, వారు గ్రామసభలకి హాజరు కాకపోవడం, గ్రామ సమస్యల పరిష్కారం గ్రామపంచాయతిది అని మాత్రమే భావిస్తున్నారంటే  ఈ సమస్య ఎంత లోతుగా వేరుకట్టుకుందో సూచిస్తోంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించడం కూడా తప్పుగా భావించే పరిస్థితి నెలకొనడం ఆందోళనకరమని, ప్రజల అజ్ఞానాన్ని ఉపయోగించుకొని తమ స్వార్థ ప్రయోజనాలను సాధించుకోవడం వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తోందని,  ఆదివాసులకి అధికారం కల్పించిన చట్టం, అధికారులకి జేబులు నింపుకోవడానికి చుట్టంగా మారిందని, ముఖ్యంగా  కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు "బూడిదలో పోసిన పన్నీరు"లా మారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయని, పెసా మోబిలైజర్స్, గ్రామసభలకి కి కేటాయిస్తున్న నిధులు  నేరుగా గ్రామసభ యొక్క ప్రత్యేక ఖాతాలో జమచేయడంతో పాటు, పెసా కమిటికి గౌరవవేతనంగా ఇస్తే పెసా గ్రామసభలకి ఆర్థిక చేయూత దొరకడంతో పాటు, నిధులపై పర్యవేక్షణ ఉంటుందని ఆదివాసీ సంఘాల నాయకులు, మేధావులు, పెసా పట్ల అనుభవం ఉన్న స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నాయి. పీసా చట్టం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా,  అమలయ్యేలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం,  ఎన్నికైన కమిటీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కూడా భాధ్యతగా పని చేస్తూ, పారదర్శక పాలన చెయ్యాలి, అవసరమైన నిధులు పెసా గ్రామసభలకి అందించాలి, అవగాహన పెంపు, పారదర్శకత, కట్టుదిట్టమైన అమలు లేకపోతే ఆదివాసీల స్వయం పాలన ఒక కలగానే మిగిలిపోతుంది.

# కుక్క కరిచిన చిన్న బాబుకు సర్జరీతో పూర్తి చికిత్స

పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 19

నేషనలిస్ట్ వాయిస్  ప్రతినిధి:

అందుగులపల్లి గ్రామానికి చెందిన ఒక్క సంవత్సర వయస్సు గల చిన్న బాబు పై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన కలకలం రేపింది. గ్రామంలో జరిగిన ఈ ఘటనలో బాబును కుక్క తీవ్రంగా కరవడంతో కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న వెంటనే పిల్లల వైద్యులు స్పందించి బాబును అడ్మిట్ చేసి అత్యవసర చికిత్స ప్రారంభించారు. కుక్క కాటు ప్రమాదకరమని గుర్తించి వెంటనే ఏఆర్వీ ఇంజెక్షన్‌తో పాటు ఖరీదైన ఇమ్యూనోగ్లోబులిన్ ఇంజెక్షన్ అందించారు. అనంతరం వైద్యులు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, గాయాల తీవ్రతను అంచనా వేశారు. ఈ రోజు నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో బాబుకు శస్త్ర చికిత్స నిర్వహించారు. కుక్క కరిచిన కారణంగా ఏర్పడిన గాయాలకు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విజయవంతంగా సర్జరీ పూర్తి చేసి బాలుడికి ఉపశమనం కల్పించారు. ప్రస్తుతం బాబు ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ శస్త్ర చికిత్సలో జనరల్ సర్జన్ డాక్టర్ కుమారస్వామి,




అనస్థీషియా నిపుణుడు డాక్టర్ రామం మరియు వైద్య బృందం పాల్గొన్నారు. వారి సేవలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. బాలుడి తల్లిదండ్రులు వైద్యుల సేవలను ప్రశంసిస్తూ ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సమయానికి సరైన చికిత్స అందించడం వల్ల తమ బిడ్డ ప్రాణాలు రక్షించబడ్డాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రజలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచిం



చారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రం, 2డి ఎకో సేవలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ చికిత్సలు వంటి అనేక సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఎవరైనా సానిటేషన్, వాష్‌రూమ్ శుభ్రత లేదా ఇతర సేవల విషయంలో డబ్బులు కోరినా వెంటనే



నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా నేరుగా సూపరింటెండెంట్‌ను సంప్రదిం చాలని సూచించారు. అవసరమైతే ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్‌లో నమోదు చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే అన్ని సేవలు ఉచితమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ లంచం ఇవ్వవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా క్రీ"శే"మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి వర్ధంతి వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్-19 నేషనలిస్ట్ వాయిస్



సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత గీట్ల ముకుంద రెడ్డి పన్నెండవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు ముకుంద రెడ్డి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. సుల్తానాబాద్ పట్టణం పై కూడా ప్రత్యేక శ్రద్ధతో పనిచేశారని, మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్న సందర్భంలో రక్షిత మంచినీటి పథకాన్ని మంజూరు చేయించి ప్రజల దాహార్తిని తీర్చారని చెప్పారు. ఆయన ఆశయాల సాధన కోసం అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి మోబిన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పల్ల సురేష్,కౌన్సిలర్ టీకే ప్రభాకర్, చింతల రాజు, మాజీ కౌన్సిలర్ ఎండి రఫిక్ కాంగ్రెస్ నాయకులు, మెంగాని శ్రీనివాస్,గరిగే శ్రీనివాస్, అమిరి శెట్టి రాజలింగం, అంతటి అభినయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# భాషా శాస్త్రవేత ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి సాహిత్య సేవ

ప్రకాశం నుంచి ఫిలడెల్ఫియా వరకు ప్రస్థానం ఇరవయ్యవ శతాబ్దపు భాషాశాస్త్ర కోవిదులలో ఎన్నదగ్గ వ్యక్తి. భాషా శాస్త్రాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి, అధ్యాపనం చేయగల సత్తా నిరూపించుకున్న పండితుడు భద్రిరాజు కృష్ణమూర్తి. ద్రావిడ భాషాశాస్త్రవిజ్ఞానిగా ఈయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. గత శతాబ్దంలో ఆధునిక శాస్త్ర పద్ధతులలో ద్రావిడభాషా పరిశోధనను జరిపి ద్రావిడభాషాధ్యయన రంగానికి శాస్త్రీయతను కూర్చి స్థిరమైన పునాది ఏర్పరచిన వారిలో ముఖ్యులు. ఈయన 2003లో రచించిన ద్రవిడియన్ లాంగ్వేజెస్ పుస్తకం గత రెండు శతాబ్దాల్లో ద్రావిడ భాషాధ్యనంలో సాధించిన అభివృద్ధిని సాధికారకంగా చర్చించి నేటి తరం ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుల పాలిటి ప్రమాణ గ్రంథంగా నిలిచిందని చెప్పవచ్చు. ద్రావిడ భాషా తత్వాన్ని గురించి, తెలుగు ధాతువుల ప్రాతిపదిక స్వరూప స్వభావాల గురించి, తెలుగు భాష నవీకరణ గురించి ఎన్నెన్నో పరిశోధనా గ్రంధాలు, వ్యాసాలు రచించాడు. నేటి భారతీయ భాషాశాస్త్రవేత్తల్లో, మౌలిక భాషా పరిశోధకుల్లో, ఆధునిక నిఘంటు నిర్మాతల్లో అగ్రగణ్యులయి ప్రపంచప్రఖ్యాతి పొందిన ఒకే ఒక్కరు భద్రిరాజు కృష్ణమూర్తిగారు. గిడుగు గురజాడల వారసులుగా వ్యావహారిక భాషోద్యమ లక్ష్యాన్ని, సర్వోన్నత విద్యాస్థాయివరకు విస్తరింపజేసి కృతకృత్యులయి తెలుగు భాష సమగ్రాభివృద్ధికి బహు విధాలుగా కృషి చేసారు. తెలుగు మధ్య ద్రావిడ కుటుంబ భాష అని నిరూపించిన భద్రిరాజు. భాషాశాస్త్ర పరిశోధనల్లో మకుటం లేని మహారాజు. తెలుగులో వృత్తి మాండలికాలే తప్ప కుల మాండలికాలు లేవని రుజువుచేసిన ఘనతా ఆయనదే. వ్యవసాయ, చేనేత వృత్తి మాండలిక పదకోశాలూ భద్రిరాజు సంపాదకత్వంలోనే రూపుదిద్దుకున్నాయి.

## బాల్యం ఉద్యోగం

కృష్ణమూర్తిగారు 1928 జూన్ 19వ తేదీన ఒంగోలులో జన్మించారు. తల్లి భారతమ్మ, తండ్రి సుబ్రహ్మణ్యం, భార్య శ్యామల. భద్రిరాజు గారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, తెలుగులో బి.ఏ.(ఆనర్స్) తో పట్టభద్రులై అక్కడే అధ్యాపకులుగా నియుక్తులయ్యారు. ఆ తరువాత అమెరికా వెళ్ళి యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో భాషాశాస్త్రంలో స్నాతకోత్తర స్థాయి పట్టా పొంది (1955), తెలుగు క్రియా ప్రాతిపదికల మీద పరిశోధన చేసి పిహెచ్.డి. డిగ్రీ అందుకున్నారు (1957). తిరిగి వచ్చిన తరువాత శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రీడర్‌గా పని చేసిన మీదట ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భాషాశాస్త్ర స్థాపకాచార్యులుగా ప్రవేశించారు (1962). ఆనాడే వారు దానికి గట్టి పునాది వేసి ఉన్నత భాషా శాస్త్ర అధ్యయన కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఫేకల్టి ఆఫ్ ఆర్ట్స్ డీన్‌గా (1973-76), యూనివెర్సిటీ సిండికేట్ సభ్యులుగా (1971-75), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసర్చ్ దక్షిణప్రాంతీయ కేంద్ర గౌరవ సంచాలకులుగా (1978-1982) వారు వివిధ పదవులను సమర్థంగా నిర్వహించారు. హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలరుగా ఏడేళ్ళు పని చేసి (1986-93) దాని సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డారు. అటు మీదట అదే విశ్వవిద్యాలయంలో ఆరేళ్ళ పాటు గౌరవాచార్యులుగా ఉన్నారు.

## ఇతర దేశాలు ఆహ్వానాలు

అనేక విదేశీయ విద్యాలయాలు, అమెరికా, జపాన్, జర్మనీ, రష్యా వంటి దేశాల్లోని సంస్థలూ భద్రిరాజు వారిని ఆచార్య పదవితో ఆహ్వానించాయి. వాటిలో స్టాన్‌ఫర్డ్‌లోని సెంటర్ ఫర్ అడ్వాన్స్ స్టడీ ఇన్ ద బిహేవియరల్ సైన్సెస్, ప్రిన్సన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్ స్టడీ, జర్మనీలోని (లీప్‌జిగ్) మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఇన్ ఇవల్యూషనరీ ఆంత్రొపాలజీ ప్రత్యేకంగా చెప్పుకోవలసినవి. వీటికి తోడు కృష్ణమూర్తిగారి విశిష్టతను సూచించే విధంగా అనేక పదవీ గౌరవాలు వారికి దక్కాయి. లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ ఇండియాకు, ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ అసోసియేషన్‌కు అధ్యక్ష పదవులు, లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ అమెరికా వరిష్ఠ గౌరవ సభ్యత్వం, ఢిల్లీలోని సాహిత్య అకాడమి కార్యనిర్వాహక వర్గ సభ్యత్వం, తరువాత సదస్యత (ఫెల్లోషిప్) మాత్రమే కాక యునైటెడ్ కింగ్‌డంలోని రాయల్ సొసైటీ ఆఫ్ ఎడింబర్ వరిష్ఠ విశిష్ట సభ్యత్వం కూడా ఈ సందర్భంలో చెప్పుకోదగ్గది. 2004లో మొత్తం భారతీయుల్లో ఈ గౌరవాన్ని పొందినవారు భద్రిరాజు కృష్ణమూర్తిగారొక్కరే. సాధారణంగా అమెరికాలో పీహెచ్‌డీకి నాలుగేళ్లు పడుతుంది. కృష్ణమూర్తి మాత్రం రెండేళ్లలోనే పరిశోధన పూర్తిచేశారు. 1957లో డాక్టరేటు పట్టా అందుకున్నారు. ఈ సిద్ధాంత పత్రంలోనే తెలుగు మధ్య ద్రావిడ భాష అని శాస్త్రీయంగా రుజువు చేశారు.

## గౌరవాలు

కొత్త డిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రిసర్చ్‌లో తెలుగు అకాడమి (హైదరాబాదు), సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారన్ లాంగ్వేజస్ (హైదరాబాదు) వంటి సంస్థల పాలక మండళ్ళలో అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడీస్ (కొత్త డిల్లీ) తాలూకు ఇండియన్ అడ్వైజరీ కమిటీలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (హైదరాబాదు) భారత ప్రభుత్వపు ప్రణాళికా సంఘంలోని వర్కింగ్ గ్రూప్ ఆఫ్ లాంగ్వేజస్ లోను వీరు సభ్యులు. తెలుగు ధ్వనుల ఉచ్చారణ గురించి ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్ట్యూట్‌లో వీరు చేసిన కృషి విశిష్టమయినది. భారత కేంద్ర సాహిత్య అకాడెమీ నిర్వాహక సభ్యుడుగా కూడా కొంతకాలం పనిచేసాడు. దేశవిదేశాల్లోని అనేక ఉన్నత విద్వత్ సంస్థల నుండి ఇంత గుర్తింపూ ఇన్ని గౌరవాలూ పొందిన వారు కోట్ల మందికి ఒక్కరుండటం అరుదు! అంతటి మాన్యత నందిన కృష్ణమూర్తిగారి మహత్తర కృషి వారు రచించిన వివిధ గ్రంథాల్లో పరిశోధనా వ్యాసాల్లో ప్రస్ఫుటమవుతుంది.

## ఆరు దశాబ్దాల కృషి

భద్రిరాజు కృష్ణమూర్తిగారు దాదాపు ఆరు దశాబ్దాల నుంచి నిర్విరామంగా చేస్తూ వచ్చిన అసదృశమయిన కృషిలో వారి ఘనతను నిరూపించే విశిష్టతలు అనేకం దీపిస్తాయి. భారతదేశం మొత్తం మీద తొలిసారిగా విదేశాల్లో భాషాశాస్త్రాధ్యనం చేసి పరిశోధన కావించారు భద్రిరాజు కృష్ణమూర్తి. భాషాశాస్త్ర సిద్ధాంతాల అనువర్తనం గాని, వివిధ కోణాల్లో భాషాధ్యయనం గాని, భారతీయ భాషల్లో మరో భాషలోనూ జరగనంత కృషి తెలుగు జరగడానికి ప్రధాన కారకులు వీరే. దక్షిణాసియా భాషల్లో ఆధునిక భాషా శాస్త్ర పద్ధతిలో వృత్తిపదకోశాల నిర్మాణం తొలిసారిగా తెలుగులోనే జరగడానికి కారకులు వీరు. తెలుగులోని ఆధునిక భాషా మండలాలను వర్గమాండలికాల స్వరూపాన్ని తొలిసారి శాస్త్రీయంగా నిరూపించినవారూ ప్రమాణ భాషా లక్షణాలనూ ప్రయోజనాలనూ నిర్దిష్టంగా నిర్వచించి స్పష్టపరిచిన వారు కృష్ణమూర్తిగారు. అన్ని స్థాయిల పాఠ్య పుస్తకాల్లోను వాడుక భాషను ప్రవేశపెట్టడానికి జరిగిన ప్రయత్నంలో సఫలత సాధించి సత్ఫలితాలు చూపించారు. విదేశీయులకు వివిధ భాషీయులకు ఇంగ్లీష్ ద్వారా తెలుగు బోధించడానికి సాధన సామగ్రిని తయారు చేశారు. తెలుగు, ఇంగ్లీష్ నిఘంటు నిర్మాణానికి పూనుకున్నారు. తెలుగు అకాడమి చేపట్టిన సామాజిక భాషా పరిశీలన పథకానికి స్వరూప స్వభావాలను, విధివిధానాలు నిర్ణయించారు. ఆధునికమైన తెలుగు భాషకు ఇంగ్లీషులో (గ్విన్ గారితో కలిసి) వ్యాకరణ గ్రంథం రచించారు.

భాషాయోజనావశ్యకతను, భాషాభివృద్ధి వ్యూహాలను విపులంగా చర్చించారు. తెలుగులోనూ ఇతర భారతీయ భాషల్లోను ప్రతికా భాషలో కనిపించే నూతన పద కల్పన విధానాలను పరిశీలించడానికి వీరు దేశంలో ప్రప్రథమంగా ఒక జాతీయ సదస్సు నిర్వహించి దాని ఫలితాలను పుస్తకరూపంలో ప్రచురించారు. దీని ప్రేరణవల్ల పత్రికాభాష ఒక ప్రత్యేక పరిశోధన రంగంగా దేశంలో విస్తరించింది. చదువురాని వయోజనులకు తెలుగు నేర్పడానికి తగిన పుస్తకాలను శాస్త్రీయంగా తయారు చేశారు.

## మాండలికాల సేకరణ

అమెరికా నుంచి వచ్చాక, భాషాశాస్త్రంలో భద్రిరాజు పాండిత్యానికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యత్వం లభించింది. సమకాలీన భాష మీద పరిశోధనలు చేయించటం, వాటి ఆధారంగా సమగ్ర తెలుగు కోశాన్ని నిర్మించటం లక్ష్యంగా వృత్తి పదకోశాల నిర్మాణానికి ఒక ప్రణాళిక తయారు చేయమని అకాడమీ ఆయనకు సూచించింది. దాంతో తెలుగునాట వాడుకలో ఉన్న వ్యవసాయ వృత్తి పదకోశం రూపకల్పనకు పూనుకున్నారు. ఈ కృషిలో చేకూరి రామారావు, లింగుట్ల కోనేటప్ప, తూమాటి దొణప్పల సహకారం తీసుకున్నారు. నాలుగేళ్లలో వ్యవసాయ వృత్తిపదకోశం పూర్తయింది. 600 పుటల ఈ గ్రంథం ఓ అపూర్వమైన ప్రయత్నమని అప్పట్లో ప్రశంసలు వచ్చాయి. అకాడమీ సభ్యుడుగా ఉన్నప్పుడే, అబ్బూరి రామకృష్ణారావు, దివాకర్ల వేంకటావధానితో కలిసి తిక్కన పదప్రయోగ కోశ రూపకల్పనలో పాలుపంచుకున్నారు కృష్ణమూర్తి. ఈ ప్రయత్నంలోనే తెలుగులో కుల మాండలికాలు లేవు, వృత్తి మాండలికాలు ఉన్నాయని నిరూపించారు. ఇదే సమయంలో కొండదొరల భాష మీద పరిశోధన చేసి, "కొండ ఆర్ కుబి ఎ ద్రవిడియన్ లాంగ్వేజ్" ను ప్రచురించారు.

## రచనలు...

భద్రిరాజు వారు తెలుగులోను, ఇంగ్లిషులోను ప్రచురించినవి 25 గ్రంథాలూ నూటికి పైగా పరిశోధన వ్యాసాలు ఉన్నాయి. కృష్ణమూర్తిగారు తెలుగులో ప్రచురించిన పలు గ్రంథాల్లో సంపాదకత్వం వహించారు. వివిధ పత్రికలకు ఆంగ్లం, తెలుగు భాషల్లో వ్యాసాలు కూడా రాశారు.

26 ద్రావిడ భాషల విజ్ఞాన సర్వస్వం. ఇక "భాష, సమాజం, సంస్కృతి" ఏమో భాషపట్ల కనీస అవగాహన ఉన్నవాళ్లకైనా భాషాశాస్త్రం గురించి అర్థమయ్యేలా రాసిన పుస్తకం.

## భాషాశాస్త్రానికి చిరునామా

పద్యంతో సాహితీ ప్రస్థానం ప్రారంభించిన భద్రిరాజు కృష్ణమూర్తి పేరు భాషాశాస్త్రానికి చిరునామాగా నిలిచిపోయింది. అమెరికా, ఇంగ్లాండు, రష్యా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల్లో వివిధ భాషాశాస్త్ర సదస్సుల్లో పాల్గొన్న ఆయన తెలుగుభాషను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. "కంటికి కనురెప్ప ఎలాగో మనిషికి భాష అలాంటిది. మనో నేత్రానికి బయటి ప్రపంచాన్ని చూపించేదీ, బయటిప్రపంచానికి మనో నేత్రాన్ని దర్శింపజేసేదీ భాషే" అని మనిషి జీవితంలో భాష పాత్రను ఘంటాపథంగా చాటిన భద్రిరాజు కృష్ణమూర్తి జీవితం ఆదర్శప్రాయం.

## శిష్యవర్గం పరంపర

భద్రిరాజు వద్ద ఆధునిక భాషాశాస్త్ర పద్ధతులలో శిక్షణ పొందిన వారిలో ప్రముఖులు కొందరు. చేకూరి రామారావుబూదరాజు రాధాకృష్ణ, పి. ఎస్. సుబ్రమణ్యంతూమాటి దొణప్ప, ఎన్. కృష్ణకుమారి,

కె. కె. రంగనాథాచార్యులు, జి. ఉమామహేశ్వరరావు మొదలైనవారు. భాషాశాస్త్ర రంగంలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి సమున్నతమైన స్థాయిని అందుకున్న కృష్ణమూర్తి తన 84వ ఏట, 2012 ఆగస్టు 11న మరణించారు. భాషాపరంగా బహుముఖమైన కృషి ఒక్క చేతిమీద జరిపి పట్టువదలని విక్రమార్కులు అనిపించుకున్నారు. తెలుగు వ్యాకరణం, మాండలిక భాషలు, నిఘంటు నిర్మాణం, అక్షరాస్యతా వ్యాపనం, ద్రావిడ భాషల తులనాత్మక అధ్యయనం వంటి విషయాల్లో కృష్ణమూర్తిగారిది

## మార్గదర్శకమైన కృషి.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమకాలీన ప్రముఖ భాషావేత్తల మన్ననలందుకున్న భద్రిరాజువారు "కృష్ణమూర్తి భారతస్య సుమహత్ గర్వకారణం" అన్ని ప్రశంసకు అన్ని విధాలా అర్హులు. "ఒక్క సిరా చుక్క, లక్ష మెదళ్ళకు కదలిక" అన్న కాళోజి మాటలను గుర్తుచేసుకుంటే భాషకున్న శక్తి సామర్థ్యాలు ఏపాటివో తెలుస్తాయి. మహాత్ముల భాష ప్రపంచానికి కొత్త దారులు తెరిస్తే, మతోన్మాదులు, మహా నియంతల భాష ప్రపంచ యుద్ధాలను సృష్టించింది. అందుకే వేల అ%శీ%శాలుగా విస్తరిస్తున్న జ్ఞానానికి నేటికీ శక్తివంతమైన వాహకంగా భాష నిలిచి వుంది. సమాజంపై భాష, భాషపై సమాజ ప్రభావాలు పడుగుపేకల్లా కలసిపోయాయి. సగటు మనిషి జ్ఞానాభివృద్ధి ఆధునిక సమాజ లక్ష్యం. ఆ లక్ష్యానికి చేరువ కావడానికి భాషను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాలి,

# ఒడ్డెరాజుల కళా నైపుణ్యం 'సింహాచల దేవాలయం'

శ్రీ సింహాచల క్షేత్రంలో ఈనాడు మనకు కనిపిస్తున్న ఆలయ స్వరూపం, దాని నిర్మాణ విశేషాలు, నిర్మాణము చేసిన మహనీయులు ఒక పరిశీలన గురించి తెలుసుకోవాలి ప్రపంచ చరిత్రకారులు. ఒడ్డెరాజుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు మేధావి వర్గం ఆలోచన చేయాలి. నిక్కచ్చిగా ఉన్న చరిత్రను కాల గర్భంలో కలిపేసి పుక్కిటి పురాణాల చరిత్రలను లోకానికి పరిచయం చేసారు. ఒడ్డెరాజుల పరిపాలన ప్రపంచంలో తిరుగులేని చరిత్రను తిరగ రాసుకున్నారు. ఇంతటి గొప్ప తెలుగు రాజులు పాలన మరెక్కడా చూడలేరు. అలాంటి వాటిలో శ్రీ సింహాచల క్షేత్రం చాలా అపురూపమైనది, అబ్బురమైనది, విలక్షణమైన క్షేత్రం. సింహగిరి పడుకున్న సింహంలా బాసిస్తున్న పర్వతం. ఇక్కడ ప్రకృతి రమణీయకత నాన్యత్ర దర్శనీయం. ఇక ఆలయం మాటకొస్తే జిలుగుకు సింహాచలం అని పూర్వ వ్యవహారం. జిలుగు మువ్వంపు శిల్పాల కానాచి సింహాచలం. ప్రస్తుతం మనకు దర్శనమిస్తున్న ఆలయం క్రీస్తు శకం 1268వ సంవత్సరంలో సూర్యవంశ వడియరాజు లాంగుల నరసింహ దేవగజపతి ఆజ్ఞ మేరకు, ఆఖ్తాయి సేనాపతి నేతృత్వంలో విమానం, కలశ స్థాపన, ముఖ మండపం, నాట్య మండపం, తిరుచుట్టు మాల్యా నిర్మాణం పూర్తి చేసినట్టు ఆలయ కుడ్యాలపై ఉన్న శాసనాల్లో 55వ స్తంభంపై చెక్కిన శాసనం ద్వారా తెలియ వస్తుంది. ఈ నిర్మాణం పూర్తి చేసి కలశాభిషేకం చేసిన మహనీయులు అఖ్తాయి సేనాపతి తనకు నియమించిన కార్యమును పూర్తి చేసిన శుభ సందర్భంగా 45 గంధ మాడలు శ్రీవారి భండారనికి సమర్పిస్తూ వాటిని ఎలా ఎలా వినియోగించాలో నిబంధనలను కూడా చేశారు. ఈ శాసనం శ్రీవారు బండారానికి ఎడమ వైపున ఉన్న ఉన్న స్తంభంపై ఉంది.

## ఆలయ నిర్మాణం కళ నైపుణ్యం

ఈనాడు మనందరం దర్శిస్తున్న అద్భుతమైన ఆలయాన్ని నిర్మాణాన్ని సంకల్పించిన శ్రీ వీర నరసింహాదేవ గజపతి, ఆలయాన్ని తన ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్మింప చేసిన ఆఖ్తాయి సేనాపతినీ ఆలయ నిర్మాణం పూర్తయి కలిసాభిషేకం చేసిన తిథి అయిన కార్తీక శుద్ధ పంచమి తిథి నాడు తలుచుకోవడం మన కనీస ధర్మంగా భావిస్తూ ఇంత అపురూపమైన శిల్ప సంపదను మనకు అందించిన శ్రీ వీర నరసింహునుకి మనమంతా స్మరించుకోవాలిసిన అవసరం ఉంది. కార్తీక శుద్ధ పంచమి తిథిని ప్రస్తుత ఆలయ శిల్పకళా నైపుణ్యంకు వీర శ్రీ నరసింహదేవ గజపతి వారి గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందా!.. వీర శ్రీ లాంగుల నరసింహ గజపతిరాజు 1238 నుంచి 1264 వరకు కళింగ రాజ్య పాలన చేశారు. తన పాలనా కాలంలో వీరు తీసుకున్న నిర్ణయాలు చర్యల వలన 400 సంవత్సరాల పాటు కళింగ రాజ్యం విదేశీయుల హస్తగతం కాకుండా ఉంది. వారి ఆస్థాన పండితులైన విద్యాధర పండితులు వారిని కీర్తిస్తూ యవనబని బల్లవ, హం వీరమని మర్దక, దుర్గా పుత్ర, పురుషోత్తమ పుత్ర అని సంబోధించారు. తురుష్క దండయాత్రలు నిర్జించి, బెంగాల్ నవాబులు దించి సువిశాలమైన సుసంపన్నమైన కళింగ సామ్రాజ్యాన్ని వారు స్థాపించారు. తురుష్కుల పై విజయానికి చిహ్నంగా కోణార్క్ దేవాలయాన్ని 1258 లో వారు నిర్మాణం కావించారు.

వీరు శ్రీకూర్మ దేవాలయాన్ని కూడా నిర్మాణం కావించారు. గజపతి బిరుదులు వహించిన మొట్టమొదటి చక్రవర్తి కాకతీయ గణపతి దేవునితో చేసిన యుద్ధం వారి చివరి యుద్ధం తన తండ్రి కాలం నుంచి ఉన్న సరిహద్దు సమస్యను పరిష్కరించి తన తండ్రి ఆనంగ భీముని కాలములో కాకతీయుల వశమైన భూభాగాన్ని దక్కించుకుని గోదావరి తీరాన్ని కళింగ సామ్రాజ్య సరిహద్దుగా చేసుకున్నారు.

## ఒడ్డెరాజులు దేవాలయ నిర్మాణాల ఔన్నత్యం

కాకతీయుల యుద్ధం తరువాత శ్రీకూర్మం సింహాచలం దేవాలయం సందర్శన కావించారు. అప్పటికే నిర్మాణమై దివ్య క్షేత్రంగా భాసిల్లుతున్న సింహాచలానికి విమాన నిర్మాణానికి ఆజ్ఞలు ఇచ్చి నిర్మాణ పర్యవేక్షణ కావించారు. 1264 సంవత్సరంలో వారి చివరి శాసనం శ్రీకూర్మం దేవాలయంలో లభించింది. వారి తుదిశ్వాస సింహాచలంలో విడిచారని, వారి వారసుడు భాను దేవుని పట్టాభిషేకం సింహాచలంలో జరిగిందని కొన్ని ఆధారాలు మనకు తెలియజేస్తున్నాయి. 1264 మే నెలలో వారి అంత్యక్రియలు భాను దేవుని పట్టాభిషేకం జరిగిందని తెలియ వస్తుంది. అప్పుడే రామాలయ నిర్మాణం ప్రారంభం అయ్యింది. వీర నరసింహ గజపతి జీవించి ఉన్నప్పుడు చాలావరకు పూర్తయిన నిర్మాణాన్ని భానుదేవులు పూర్తి చేశారని, 1268 సంవత్సరానికి ఇప్పుడు మనం కనిపిస్తున్న దేవాలయం నిర్మాణాలు అందుబాటులోకి వచ్చాయని తెలుస్తోంది. ఎన్నో మహా యుద్ధాలు చేసి, మహొన్నత నిర్మాణాలు కావించిన మహనీయుడు, సింహాచల దేవాలయ పునర్నిర్మాణధనుడు శ్రీ వీర నరసింహదేవా గజపతి వారిని దేవాలయ పునర్నిర్మాణ వార్షికోత్సవ సందర్భంగా గుర్తు చేసుకోవడం మనందరి కనీస బాధ్యత. త్రిక లింగాధిపతి, త్రిమత అనువర్తి అయినా నరసింహుని సేవలో తరించి సింహాచలానికి తన్నుతాను సమర్పించుకున్న నరసింహ గజపతి శతదా స్మరణీయుడు.

# మహిళా బిల్లు పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉంది

- నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం 19 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

ఉట్నూర్ మండలం లోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ మహిళా బిల్లు పైన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందనీ బిజెపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందనీ అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అత్యున్నత స్థాయిలో మహిళలను కూర్చోబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టిది అన్నారు. డిలిమిటీషన్ పేరుతో దక్షిణ రాష్ట్రాలకి అన్యాయం చేయాలనే ఉద్దేశంతో బిజెపి ఈ బిల్లును ప్రవేశపెట్టింది, అందుకే సరైన సంఖ్య బలం లేక బిల్లు విగింది అని ఇప్పటికైనా సరైన పద్ధతిలో మహిళా హక్కులకు కేంద్ర ప్రభుత్వం రక్షణ కల్పించే బిల్లు ప్రవేశపెడితే కాంగ్రెస్ అధిష్టానం సానుకూలంగా ఉంటుంది అని ఇప్పటికే కాంగ్రెస్ అగ్ర నాయకులు తెలిపారని అన్నారు. దేశంలో భారత రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఓటేసిన పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి

## చీకూరి లీలావతి



**హుజూర్ నగర్: నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో మహిళా హక్కులపై పోరాటం చేస్తున్న స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి మహిళల రిజర్వేషన్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసిన పార్టీలకు మహిళలు తమ ఓటు హక్కుతోనే తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో వీగిపోయిన సందర్భంలో విపక్ష పార్టీల నాయకులు చప్పట్లు కొడుతూ ఆనందం వ్యక్తం చేయడం వారి అసలు వైఖరిని బయటపెట్టిందని విమర్శించారు. మహిళలకు దేశంలో సగభాగం స్థానం ఉందని చెప్పే నాయకులు కనీసం 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికే తీవ్రంగా వ్యతిరేకించడం విచారకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహిళలందరూ ఒక్కటిగా నిలబడి, తమ ఓటు ద్వారానే తగిన సమాధానం ఇవ్వాలని ఆమె సూచించారు. మహిళా హక్కులను నిర్లక్ష్యం చేసిన పార్టీలపై నిరసనగా ఈరోజును "బ్లాక్ డే"గా పాటించాలని కూడా పిలుపునిచ్చారు....

# అన్న ప్రసన మహోత్సవంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 19**

తెలుగుదేశం పార్టీ ఖమ్మం నగర నాయకులు పెమ్మసాని హరీష్ కుమారుడి అన్నప్రసన వేడుక మహోత్సవం ఖమ్మం అల్లిపురం రోడ్డులోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొని చిన్నారిని వారి దంపతులను ఆశీర్వదించిన , కొండబాల కరుణాకర్ , వనమా వాసు ,మల్లెంపాటి అప్పారావు , గడిపూడి వెంకటేశ్వర్లు , రాయల కోటేశ్వరావు , నాగార్జున శ్రీనివాస్ ,నామా ఉపేందర్ , కర్నాటి అశ్వని కుమార్ , పాలడుగు కృష్ణ ప్రసాద్ , నల్లమోతు సత్యనారాయణ , కామినేని శ్రీనివాస్ , పరిటాల నాగార్జున , మల్లెంపాటి లహరిన్ , బోడేపూడి రవి , దొడ్డ కృష్ణ రావు , జనార్ధన చారి , మంచినీళ్ల శేషు , డి. నాగేశ్వరావు , కంచుమర్తి బాబు రావు , మున్నంగి నాగేశ్వరావు , రజాక్ , సామినేని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు





PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656